జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 290 విశాఖపట్నం | శనివారం 17 జూన్2023 | 8 పేజీలు | వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్టీ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


# టిడ్కో ఇళ్లను ప్రారంభించిన జగన్

## రాష్ట్ర సర్కార్ నిర్మిస్తుంది జగనన్న కాలనీలు కాదు.. ఊర్లు

## ఉచితంగా టిడ్కో ఇళ్లు ఇస్తామన్న హామీని నెరవేర్చాం

## రాష్ట్రంలో 30.68 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చాం

## గుడివాడ బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి



విజయవాడ : రాష్ట్రంలోని అతిపెద్ద టిడ్కో లే అవుట్లలో ఒకటైన కృష్ణా జిల్లా గుడివాడ మునిసిపాలిటీ పరిధిలోని మల్లాయపాలెంలో 77 ఎకరాల్లో నిర్మించిన 8,912 టిడ్కో ఇళ్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. గుడివాడలోని మల్లాయపాలెం టిడ్కో లే అవుట్‌కు సిఎం జగన్ చేరుకున్నారు. ముఖ్యమంత్రికి మాజీ మంత్రి కొడాలి నాని, మంత్రి జోగి రమేష్, ఎంపీలు వల్లభనేని బాలశౌరి, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్యేలు పేర్ని నాని, కైలే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్ బాబు, వల్లభనేని వంశీ తదితరులు ఘనస్వాగతం పలికారు. మల్లాయపాలెం టిడ్కో లే అవుట్‌లోని టిడ్కో ఇళ్ల మధ్య నుంచి సిఎం రోడ్ షో కొనసాగింది. టిడ్కో గృహాలను సిఎం సందర్శించారు. అనంతరం టిడ్కో ఇళ్ల సముదాయంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో వైఎస్.జగన్ మాట్లాడుతూ ... రాష్ట్ర సర్కార్ నిర్మిస్తుంది జగనన్న కాలనీలు కాదు.. ఊర్లు అని అన్నారు. అధికారంలోకి వస్తే ఉచితంగా టిడ్కో ఇళ్లు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. జగనన్న కాలనీల్లో 16,240 కుటుంబాలు నివాసం ఉండబోతున్నాయని, గుడివాడ నియోజకవర్గంలోనే 13,140 మందికి ఇళ్ల పట్టాలిచ్చామని ప్రకటించారు. ప్రతి లబ్ధిదారునికి రూ.7 లక్షల ఆస్తిని ఉచితంగా ఇచ్చామన్నారు. 8,659 ఇళ్లకు అదనంగా జూలై 7న మరో 4,200 ఇళ్లు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో 30.68 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 వేల జగనన్న కాలనీలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి లబ్ధిదారునికి ఇచ్చిన ఇంటిస్థలం విలువ రూ.2 లక్షల నుంచి రూ. 10 లక్షలు ఉంటుందన్నారు. గుడివాడలో పేదలకు చంద్రబాబు ఒక్క సెంటు స్థలం, ఇళ్లు కానీ ఇవ్వలేదని విమర్శించారు. చంద్రబాబు పేదల వ్యతిరేకి అని ధ్వజమెత్తారు. మూడుసార్లు సిఎం అయిన చంద్రబాబు టిడ్కో ఇళ్లు కట్టలేకపోయారని ఆరోపించారు. చంద్రబాబు సిఎంగా ఉన్నప్పుడు ఒక్కవర్గానికైనా మంచి చేశారా ? అని ప్రశ్నించారు. మరోసారి ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు తయారయ్యారని అన్నారు. మరోసారి ఛాన్స్ ఇవ్వాలంటున్న బాబు అప్పుడు ఏం చేశారు ? అని అడిగారు. " మంచి చేశాను కాబట్టి ఓటు వేయండి అని అడగడం లేదు." అన్నారు. ప్రజలకు మంచి చేసిన చరిత్రే బాబు దగ్గర లేదని సిఎం జగన్ మండిపడ్డారు. టిడ్కో ఇళ్ల కోసం చంద్రబాబు పేదల పేరుపై అప్పుగా రాశారని, పేదలు నెలకు రూ. 3 వేల చొప్పున 20 ఏళ్లు కట్టాలన్నారని చెప్పారని అన్నారు. ఈ ప్రభుత్వం 300 చ.అ ఇళ్లను రూపాయికే అందిస్తోందన్నారు. చంద్రబాబు తాను చేయని పని చేసినట్టుగా ప్రచారం చేసుకున్నారని సిఎం జగన్ ఆరోపించారు. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలిస్తే కోర్టుకు వెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు. తాము సుప్రీం కోర్టు వరకూ వెళ్లి పోరాడి ఇళ్ల స్థలాలను ఇవ్వగలిగామని సిఎం జగన్ తెలిపారు.

# తిరుపతి గోవిందరాజ స్వామి ఆలయ సమీపంలో భారీ అగ్నిప్రమాదం

## దాదాపు 10 కోట్ల ఆస్తి నష్టం



తిరుపతి: ప్రజాపాలన ప్రతినిధి: తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయం సమీపంలో ఇవాళ భారీ అగ్ని ప్రమాదంజరిగింది. లావణ్య ఫోటో ఫ్రేమ్ వర్క్స్ దుకాణంలో మంటలు చెలరేగాయి. రద్దీ ప్రాంతంలో, ఇండ్ల మధ్య ఉన్న దుకాణంలో మంటలు రావడంతో అక్కడ పరిస్థితి అదుపు తప్పింది. గోవిందరాజ స్వామి గుడి రథ మండపం వద్దకు మంటలు వ్యాపించాయి. మూడంతస్థుల భవనంలో ఎగసిపడుతున్న మంటల్ని ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తోంది. భారీగా ఎగిసిపడుతున్న మంటలను చూసి పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇరుకైన ప్రాంతంలో ఘటన జరగడంతో దూరం నుంచే మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది శ్రమిస్తున్నారు. ఫోటో ఫ్రేమ్ దుకాణంలో దాదాపు 10 కోట్ల విలువైన ఫోటో ఫ్రేమ్‌లు ఉన్నట్లు తెలుస్తోంది. మంటలు మరిన్ని షాపులకు వ్యాపిస్తున్నాయి. మహారథానికి కూడా నిప్పు అంటుకుంది. గోవిందరాజుకు చెందిన మహారథం తగలబడినట్లు స్థానికులు చెబుతున్నారు. అగ్నిప్రమాదంతో అలర్ట్ అయిన భక్తులు పరుగులు తీశారు. ఇటీవలే ఆలయ విమాన గోపురానికి బంగారు తాపడం పూర్తయిన విషయం తెలిసిందే.

# ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు మొదలైంది: చంద్రబాబు



కుప్పం: ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు మొదలైందని టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు. వైసిపి నేతలు రాష్ట్రంలోని పంచభూతాలను మింగేశారని ఆరోపించారు. మూడో రోజు కుప్పం పర్యటనలో భాగంగా పార్టీ నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు."రాష్ట్రం నుంచి వైసిపిని ఇక తరిమికొట్టడమే మిగిలింది. భయపెట్టి ఎక్కువ కాలం రాజ్యం చేయలేరు. నియంత కిమ్ సోదరుడే జగన్. పులివెందులలో ఆయన భయపెట్టి గెలుస్తున్నారు. కుప్పంలో ప్రజలు నన్ను అభిమానంతో గెలిపిస్తున్నారు. హుద్‌హుద్‌కు భయపడని విశాఖ.. వైసిపి అక్రమార్కులకు వణికిపోతోంది. రాష్ట్రాన్ని గాడిలో పెట్టడమే నా లక్ష్యం" అని చంద్రబాబు అన్నారు.

# యాప్ ల పేరుతో వీరబాదుడు..

## కార్పొరేట్ స్కూళ్ల నయా దోపిడి..

అమరావతి, : ఒకటవ తరగతి ఫీజు అక్షరాల రూ.25 వేలు, నోట్ బుక్స్‌ల ఖరీదు రూ.7 వేలు పైమాటే.. 2వ తరగతి ఫీజు రూ.28 వేలు, నోట్ బుక్స్ ఖరీదు రూ.8,200 లు, 3వ తరగతి ఫీజు రూ.30 వేలు, నోట్ బుక్స్ ఖరీదు రూ.10 వేలు, ఇవి కాకుండా యూనిఫాం, టై, బెల్టు, షూస్ పేరుతో మరో రూ.5 వేలు పైగా వసూళ్లు..ఇదంతా అమెరికా లోని కార్పొరేట్ స్కూల్ ఫీజులు అనుకుంటే మాత్రం మీరు పప్పులో కాలేసినట్టే. అక్షరాల ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాల్లో కార్పొరేట్ స్కూళ్ల దందా ఇది. మరికొన్ని కార్పొరేట్ స్కూళ్లలో అయితే పై ఫీజుల కంటే మరింత అదనంగా కూడా బాదేస్తున్నారు. అయితే ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల దోపిడీ పెద్దగా కొత్తేమి కానప్పటికీ ప్రస్తుత ఏడాది మాత్రం కొన్ని కార్పొరేట్ స్కూళ్లు తమ దందా స్టైల్‌ను మార్చే శారు.అభివృద్ధి చెందుతున్న సాంకే తిక పరిజ్ఞానాన్ని అడ్డం పెట్టుకుని యాప్‌ల ముసుగులో కొత్త తరహా దోపిడీకి తెరలేపారు. అయితే యాప్ ల పేరుతో ఫీజులు వసూలు చేస్తూ తమ బండారం బయట పడ కుండా ఉండేందుకు గుట్టుచప్పుడు కాకుండా నోట్ బుక్స్ బిల్లులోనే అదనపు బాదుడు బాదేస్తున్నారు. ఆ బిల్లులో నుంచి తరగతిని బట్టి రూ.2 వేలు నుంచి రూ.3 వేలు దోచేస్తున్నారు. అందుకు బిల్లులు కూడా ఇవ్వకపోగా నోట్ బుక్స్ బిల్లులో కూడా తగ్గించి చూపిస్తున్నారు. దీన్ని బట్టి చూస్తుంటే నోట్ బుక్స్ అమ్మకాల్లోనూ పెద్దఎత్తున గోల్‌మాల్ జరుగుతున్నట్లు స్పష్టంగా



అర్థమవుతోంది. ఓవైపు ఫీజుల దోపిడీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కఠిన చర్యలు తీసుకుంటూ ఆ దిశగా ఆయా పాఠశాలల్లో ఫీజులను నియంత్రించింది. అందుకోసం విద్యాశాఖకు స్పష్టమైన ఆదేశాలు కూడా జారీ చేసింది. అయితే ఆయా జిల్లాల్లో మాత్రం విద్యాశాఖ అధికారులు కార్పొరేట్‌కు దాసోహం అవుతున్నారే తప్ప విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకు తింటున్న కార్పొరేట్ యాజమాన్యంపై మాత్రం చర్యలు తీసుకోలేకపోతుంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ దందా మరింత జోరుగా సాగుతోంది.


ఆహ్వానం

మాస్టర్ కీ టీవీ ఛానెల్

MASTER KEY TV

"దేశాభివృద్ధి అంటే అన్ని కులాలు అభివృద్ధి అయినట్లు కాదు"

"కులాలన్ని అభివృద్ధి అయితేనే దేశాభివృద్ధి.."

రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ ప్రస్తుతం మూడు కులాలకు / మూడు పొలిటికల్ పార్టీలకు మీడియాలుగా విడిపోయాయి.ఆయా కులాలకు / పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తున్నాయి.

"మిగిలిన కులాల సమస్యలను పట్టించుకోవడం లేదు"

ప్రతి పౌరుడిని మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. .

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది

ఈ ఛానెల్ నిర్మాణం లో మీరు కూడా కనీసం 10,000 రూపాయలు అంతకంటే ఎక్కువ విలువ కలిగిన వాటాలను తీసుకొని మద్దతు దారులుగా చేరవలసిందిగా ఆహ్వానిస్తున్నాను. ఈ వాటాలు 2026 పబ్లిక్ ఇష్యూ తర్వాత ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం కలదు.

మన ఛానెల్ ని మనమే నిర్మించుకుందాం..........

పేదల పక్షాన నిలుద్దాం............

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం...............

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం............

డా.కె. శివ భాగ్యారావు , IRS-vrs

చైర్మన్ మాస్టర్ కీ టీవీ ఛానెల్.

For Details Contact :

9154958315, 7660027683


# జనసేన నేతలకు పవన్ క్లాస్



కాకినాడ: "గత ఎన్నికల్లో రెండుచోట్ల పోటీచేయడం నాకు ఇష్టం లేదు. అయినా నన్ను ఓడించడానికి కక్ష కట్టారు. ఉన్న ఓట్ల కంటే అధికంగా పోలయ్యేలా చేసి నన్ను అసెంబ్లీలో అడుగుపెట్టకుండా చేశారు. ప్రజలిస్తే సీఎం పదవి స్వీకరిస్తా" ఇది జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రకటన. అయితే అందుకు సమాయత్తంగా లేని జనసైనికులపై సేనాని అసంతృప్తిగా ఉన్నారు. నేతల నిర్లక్ష్యాన్ని పవన్ ఏమాత్రం సహించడం లేదు. పార్టీ కోసం కలిసి పనిచేయాలనే నేతలకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఇందులోభాగంగా పిఠాపురం నియోజకవర్గ జనసేన నేతలకు పవన్‌కల్యాణ్ క్లాస్ తీసుకున్నారు. ఇంట్లో కూర్చుని గెలిచేయాలి.. అధికారం వచ్చేయాలంటే కుదరదని తేల్చిచెప్పారు. పార్టీ కోసం కష్టపడే నాయకులుగా మరింత ముందుకు వెళ్లాలని సూచించారు. అన్ని చోట్లకు పవన్?కల్యాణ్ రావాలంటే ఎలా? అని ప్రశ్నించారు. ప్రతికూల పరిస్థితుల మధ్య మనం ఎదురెళు _న్నామని, పార్టీ అభివృద్ధికి కోసం మరింత కృషి చేయాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

# నైతిక విలువలతో కూడిన వార్తలను ప్రచురించాలి

**ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు**

**కొమ్మినేని శ్రీనివాసరావు లైవ్ షోలు చాలా అద్భుతంగా ఉంటాయి: నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

**మంచి వార్తలు రాసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి కొమ్మినేని: వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు**

**సీనియర్ పాత్రికేయులకు సన్మానం చేయడం సంతోషకరం: పలనాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తే టి.**





పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 16 (ప్రజా పాలన ప్రతినిధి): విలువలతో కూడిన వార్తలను ప్రచురించినప్పుడు జర్నలిస్టుకి మంచి విలువ ఉంటుందని ఆంధ్ర ప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు శుక్రవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో మున్సిపల్ గెస్ట్ హౌస్ నందు విలేకరులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పలనాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ విలువలతో కూడిన వార్తలు అందించినప్పుడు ఆ జర్నలిస్టుకు విలువ ఉంటుందని అన్నారు,ప్రభుత్వం జర్నలిస్టులకు ఇవ్వవలసిన రాయితీలు అందేలా కృషి చేస్తానని అన్నారు, నరసరావుపేట జర్నలిస్టులతో ముఖాముఖిగా మాట్లాడటం సంతోషంగా ఉందని అన్నారు, కొన్ని పత్రిక యాజమాన్యాలు ద్వంద వైఖరిని అవలంబిస్తూ తప్పుడు కథనాలను ప్రచురిస్తున్నాయని తప్పుపట్టారు, జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల మధ్యలో ఉండి వారి సమస్యలపై ప్రభుత్వముతో తెలుపుతూ పనిచేసేవారని అన్నారు, కరోనా సమయంలో జర్నలిస్టు చేసిన సేవలు మరువలేవి అని అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి ఆ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడానికి జర్నలిస్టు ప్రత్యేకమైన శ్రద్ధ చూపుతున్నారని అన్నారు, వినుకొండ ఎమ్మెల్యే బొల్ల బ్రహ్మనాయుడు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో మొదటిసారిగా మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు తో పాత్రికేయులతో ముఖాముఖి మాట్లాడటం వారి సమస్యలు వినడం, చాలా సంతోషంగా ఉందని అన్నారు జర్నలిజం అంటే సమాజానికి గొప్ప సేవ అని అన్నారు. మనం రాసే వార్త ఎవరికీ ఇబ్బంది కలుగకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుంటే కొన్ని పత్రికలు వాటిని చెడుగా ప్రచారం చేయడం కరెక్ట్ కాదని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ సెక్రెటరీ మామిడిపల్లి బాలగంగాధర్ తిలక్,పలనాడు జిల్లా డి అండ్ పి ఆర్ ఓ దీప్తి, రొంపిచర్ల జడ్పిటిసి ఓబుల్ రెడ్డి, పుడ చైర్మన్ మిట్టపల్లి రమేష్, నరసరావుపేట జడ్పిటిసి చిట్టిబాబు, పల్నాడు జిల్లా ప్రెస్ క్లబ్ నరసరావుపేట గౌరవ అధ్యక్షులు టీవీ9 ప్రసాద్, సూర్య బండి శివ,10 టీవీ అప్పారావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమణారెడ్డి, సెక్రెటరీ ఐ న్యూస్ నాగరాజు, ట్రెజరర్ శివ, జాయింట్ సెక్రెటరీ ప్రజా పాలన తెలుగు దినపత్రిక జిల్లా ఇంచార్జ నందిగం సుదీర్ బాబు,సాక్షి టీవీ సుంకిరెడ్డి, విశాలాంధ్ర మోహన్ రావు, రమేష్ , మీడియా మిత్ర కొనిజేటి రమేష్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



ప్రజా పాలన గోకవరం:విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని గోకవరం వైసీపీ సీనియర్ నాయకులు సుంకర వీరబాబు అన్నారు. జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని భూపతిపాలెం గురుకుల పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రశంశా పత్రాలు,నగదు అందజేశారు.పాఠశాలకు చెందిన పడాల మహేంద్ర, బర్రే సూర్యచక్రప్రవీణ్, కోడినాగుల వీరవెంకట అప్పారావులు మొదటి మూడు స్థానాల్లో నిలవగా ప్రభుత్వం నుంచి రూ.10 వేలు నగదు పురస్కారం లభించింది.వీరిలో పడాల మహేంద్ర 581 మార్కులతో మండల ప్రథమ స్థానంతో పాటు నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రూ.50 వేలు నగదు, పురస్కారం అందుకున్నాడు.ఈ సందర్భంగా సుంకర వీరబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తున్నారన్నారు.దాని నిదర్శనమే ఈ ఫలితాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.రవి, పిఎమ్‌సీ చైర్మన్ గన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ స్కంద బాలాజీ సూర్యదేవాలయ నిర్మాణమునకు విరాళం



గోకవరం ప్రజా పాలన సనాతన ధర్మ ప్రబోధనా సమితి ఆధ్వర్యంలో స్థలదాత అక్షింతల రాణి రాజా దంపతుల ప్రోద్బలంతో దాతల సహయంతో గోకవరం గ్రామంలో నిర్మితమవుతున్న చారిత్రాత్మక ప్రతిష్టాత్మకమైన సూర్య దేవాలయం(రాతి కట్టడం)మునకు గోకవరం గ్రామ వాస్తవ్యులు శ్రీమతి తోటరత్నం రాంబాబు దంపతుల పేరు మీదుగా వారి కుమారులు తోట త్రిమూర్తులు తోట నాని 2,50,000/రూపాయి లను చెక్కు రూపంలో సమితి ప్రధాన కార్యదర్శి అక్షింతల రాజాకు అందజేశారు.ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా, ఋషుల ఆశయాలను నెరవేర్చు ధార్మిక వేదికగా,సంపూర్ణ ఆధ్యాత్మిక కేంద్రంగా ఈ ఆలయం నిర్మాణం జరుగుతున్నదని.గోకవరం మండలం చుట్టుపక్కల ప్రాంతాల్లో హిందూ ధర్మాన్ని పరిరక్షించుటలో నిష్పక్షపాతంగా సమితి కనబరుస్తున్న అంకితభావం పట్ల విశ్వాసం ఉన్న వారందరూ ఈ నిర్మాణంలో భాగస్వామ్యులై మమ్మల్ని ఆశీర్వదించి ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దోసపాటి సుబ్బారావు,కొరిపిల్లి అప్పలస్వామి,పిల్లంగోరు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## మణి బుక్ స్టాల్ వ్యవస్థాపకులు, అభ్యుదయవాది టి.పి మణి ఇకలేరు




నెల్లూరు, ప్రజాపాలన ప్రతినిధి: తాడేపల్లి మణి అలియాస్ మణి బుక్ స్టాల్ నెల్లూరు ఉదయం మరణించారు. దాదాపు ఐదు దశాబ్దాలుగా అభ్యుదయ సాహిత్యాన్ని విక్రయించే చిన్న రోడ్డు పక్కన దుకాణం నడిపిన టి.పి మణి ఇక లేరు. పుట్టింది తమిళనాడు అయినా యాభై సంవత్సరాలు పైగా నెల్లూరు లో గడిపారు తన ప్రస్థానం 1970 లో ఖది బండర్‌లో చిరు ఉద్యోగిగాఉండేవారు అక్కడ జరుగుతున్న అవినీతి బాధ్యతారాహిత్యం వలన సంస్థ నుంచి బయటకు వచ్చారు, 1980 లో బడ్డీకొట్టు కి గ్రాసరీ సప్లై చేసేవారు. హైదరాబాద్ బుక్ ట్రస్ట్, ప్రజాశక్తి విశాలాంధ్ర బుక్ ట్రస్ట్, నవయుగ పబ్లికేషన్స్ ఇతర ప్రచురణకర్తల నుండి ప్రేరణ పొందిన మణి 1984 ఆగస్టు లో నెల్లూరు సండే మార్కెట్ లో బుక్ స్టాల్ స్థాపించారు 1997 వరకు నడిపించారు.వయోభారం తో గత పాతిక సంవత్సరాలుగా అతని కుమారుడు డాక్టర్ దుర్గేష్ బత్తలపల్లి, కణేకల్లు ఆర్డీటీలో పీడియాట్రీషియన్ దగ్గర ఉండేవారు. 92 సంవత్సరాల వయస్సులో, ఈ ఉదయం కణేకల్ ఆర్డీటీ ఆఫీసు వద్ద తన కుమారుడి నివాసంలో వయోభారంతో కన్నుమూశారు. అతను విస్తృతంగా చదివే వ్యక్తి, పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి, జెట్టి శేష రెడ్డి, రాష్ట్రంలోని వామపక్ష నాయకులతో సన్నిహిత సంబంధాలు ఉండేవి. మణి బుక్ స్టాల్ అన్ని వర్ణాల వామపక్ష సిద్ధాంతకర్తల, అభ్యుదయవాదులుసేకరణ కేంద్రంగా ఉంది. నెల్లూరు టౌన్ హాల్‌లో ఎన్నో సభలు సమావేశాలు నిర్వహించారు. తాను చనిపోయిన తర్వాత వైద్య విద్యార్థుల ప్రయోజనార్థం తన దేహాన్ని ఇవ్వమని దేహ దానవీలునామా పత్రం వ్రాశారు. ఈ మధ్యాహ్నం ఆయన భౌతికకాయాన్ని బళ్లారిలోని టీచింగ్ కాలేజీకి అప్పగించనున్నారు. జన విజ్ఞాన వేదిక, ప్రజా సైన్స్ వేదిక, అనంత దేహ దాతల సంస్థ, నాస్తిక మండలి, హేతువాద సంఘం ఎన్నో అభ్యుదయ సంఘాలతో కలిసి పనిచేశారు. మనమందరం మణి బుక్‌స్టాల్‌ను మన జీవితాల్లో గౌరవప్రదంగా గుర్తుంచుకుంటాము. నిన్నటి తరం అభ్యుదయవాదులను, వామపక్ష మేధావుల ఆదర్శాలను ప్రజలలోకి తీసుకురావడానికి ఉద్యమించిన వారిలో మణి గారు ఒకరు. ప్రజాసైన్స్ వేదిక నాయకులు డా. సురేష్ బాబు, బి.వి రాధాకృష్ణ మూర్తి, డా మురళీధర్, డా మువ్వా రామారావు, జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డా బ్రహ్మ రెడ్డి, మాజీ ఎంఎల్సి డా గేయానంద్ తదితరులు నివాళులర్పించారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలి

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా**



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి జూన్ 16 : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ పకడ్బందిగా జాబితా రుపొందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఓటరు జాబితా రూపకల్పన, చేరికలు , తొలగింపు, ఎన్నికల జాబితా స్వచ్చికరణ, యువ ఓటర్ల నమోదు , జెండర్ రేషియో , ఈపి రేషియో, ట్రాన్సజెండర్స్ , నిరాశ్రయ ప్రజలను ఓటర్లుగా నమోదు , ఎన్నికల ఫిర్యాదులు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో అయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ పకడ్బందిగా జాబితా రుపొందించుటకు ప్రణాళిక చేయాలని అధికారులను ఆదేశించారు.ఓటర్ల పూర్తి జాబితా పబ్లికేషన్ చేసేముందు సంబంధిత బీఎల్వోలు వ్యక్తిగతంగా పరిశీలించి పోలింగ్ స్టేషన్ లో ప్రదర్శించాలని తెలిపారు. అదేవిదంగా 100 సంవత్సరాలు దాటి వయస్సు కలిగిన ఓటర్ల జాబితా స్వయంగా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. నిరాశ్రయులు , ట్రాన్సజెండర్స్ ను ఓటర్లు గా నమోదు చేయుటకు అవగాహన కల్పించాలని అన్నారు. ఓటరు నమోదుకు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రత్యేక కార్యక్రమాలు రుపొందించి అమలు చేయాలని సూచించారు. ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ జిల్లా వ్యా ప్తంగా స్వీప్ కార్యక్రమాల ను పెద్ద ఎత్తున చేపట్టాలని ఆయన సూచించారు. ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమోగ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున జిల్లాలో ఓటరు జాబితా రూపకల్పన, చేరికలు , తొలగింపు, ఎన్నికల జాబితా స్వచ్చికరణ, యువ ఓటర్ల నమోదు , జెండర్ రేషియో , ఈపి రేషియో, ట్రాన్సజెండర్స్ , నిరాశ్రయ ప్రజలను ఓటర్లుగా నమోదు , ఎన్నికల ఫిర్యాదులు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా సీఈవో కు వివరించారు. కొత్త ఓటర్ల నమోదు పై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. స్వచ్ఛమైన ఎన్నికల జాబితా రూపకల్పనకు ఎన్నికల కమిషన్ సూచనలు , సలహాలు ఎప్పటికప్పుడు పాటిస్తూ, అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున, జివీఎంసి కమీషనర్ సాయి కాంత్ వర్మ, డిఆర్వో శ్రీనివాసమూర్తి , ఆర్డీఓలు హుస్సేన్ సాహెబ్ , భాస్కర్ రెడ్డి , తహశీల్దార్లు, ఎలక్షన్ సెల్ సిబ్బంది , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎవరికీ భయపడవద్దు... దళితులపై దాడులు చేసిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటాం : ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్





గోకవరం, ప్రజా పాలన :దళితులు ఎవరికీ భయపడవలసిన అవసరం లేదని దళితులపై దాడులు చేసిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటామని ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ అన్నారు. గురువారం గోకవరం మండలం తిరుమలయపాలెం లో ఇటీవల దళితులకు అగ్రవర్ణాలకు మధ్య తలెత్తిన వివాదం నేపథ్యంలో ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ దళితులను పరామర్శించారు. ఈ సందర్భంగా విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ మనకు దేవుడిని ఆయన విగ్రహం కోసం ఇక్కడ దళితులు చేసిన పోరాటం చారిత్రాత్మ కమైనదని, ఇపుడు రాష్ట్రమంతా తిరుమలాయ పాలెం దళితుల కోసమే చర్చించుకుంటున్నారన్నారు. పొరపాటున తప్పుగా అంబేద్కర్ విగ్రహం పెడితే అధికారులు చట్ట పరంగా చర్యలు తీసుకోవాలి తప్పితే దౌర్జన్యాలకు పాల్పడకూడదని హెచ్చరించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఉండగలుగుతున్నారని, ఆయన రాజ్యాంగంలో పొందుపరిచిన విషయాలను అందరూ గౌరవించాలని అటువంటి అంబేద్కర్ అందరివాడు అయినప్పటికీ కొంతమంది అంబేద్కర్ ను కేవలం దళితుడిగా చిత్రీకరించడం జరిగిందన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని కి కాపలాగా ఉన్న దళిత మహిళలు, యువకులపై విచక్షణ రహితంగా పోలీస్ యంత్రాంగం గూండాల్లా మారి అర్ధరాత్రి మూడున్నర ప్రాంతంలో లైట్లు ఆర్పి తీవ్రంగా గాయపరిచార న్నారు. అంబేద్కర్ విగ్రహం విషయంలో తలెత్తిన వివాదం లో దళితులను పరామర్శించేందుకు వచ్చిన నాయకులపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దారుణం అన్నారు. సంఘటన జరిగిన రోజు నుండి ప్రతిరోజు ఇక్కడ దళిత నాయకులతో మాట్లాడుతూనే ఉన్నానని, 16 మందిపై కేసులు పెట్టారని తెలుసుకుని అందులో 14 మందిపై కేసుల లేకుండా చేయడం జరిగిందన్నారు. ఇద్దరు పైన మాత్రమే కేసు నమోదైందని వారికి బేలు తీసుకొచ్చి కేసులు లేకుండా చేస్తానని దళితులకు ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ హామీ ఇచ్చారు. అలాగే దళితులపై కుల బహిష్కరణ జరుగుతుందని, దళితులకు పాలు, కూరగాయలు, నిత్యవసర సరుకులు అమ్మకపోయినా అటువంటి వారిపై తక్షణం కేసులు నమోదు చేయాలని సిఐని విక్టర్ ప్రసాద్ ఆదేశించారు. విపర్తి చందు అనే దళిత వ్యక్తి కి ప్రాణహాని ఉందని, ఏం జరిగినా దానికి పోలీస్ డిపార్ట్మెంట్ బాధ్యత వహించవలసి వస్తుందన్నారు. తిరుమలాయపాలెం లో 144 సెక్షన్ పెట్టి కేవలం దళితపేటకే ఆ సెక్షన్ వర్తింపచేస్తారా అంటూ తాసిల్దార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు . అలాగే పోలీస్ లు దళితపేటలోనికి రావద్దు అని ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ హెచ్చరించారు. 19వ తేదీన విజయవాడ లోని తన కార్యాలయానికి వచ్చి దళితులకు జరిన అన్యాయాన్ని రాసిస్తే అందుకు బాధ్యులైన వారందరిపై వెంటనే చర్యలు తీసుకుంటాన్నారు. అలాగే దళితులపై ఉన్న కేసులు అన్ని తీసి వేయిస్తానని దళితులకు హామీ ఇచ్చారు. పోలీస్, రెవెన్యూ , పంచాయతీ సంబంధిత శాఖ అధికారులపై తక్షణ చర్యలు తీసుకుంటాం అన్నారు. ఇక్కడ పరిస్థితి ఉధృతంగా ఉ ందని, దళితులు తీవ్ర భయాందోళన చెందుతున్నారని విక్టర్ ప్రసాద్ అన్నారు. ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం గాయపడిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి రావలసిన రాయితీ వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ రాకతో భారీ సంఖ్యలో పోలీసులు మోహరించారు.

## చెరువు అక్రమ తవ్వకం..

**గురజాడ గ్రామస్థుల తిరుగుబాటు**

కృష్ణా: గ్రామంలో×× చెరువు అక్రమ తవ్వకంపై పమిడిముక్కల మండలం గురజాడ గ్రామస్థులు తిరుగుబాటుకు దిగారు. జిల్లా కలెక్టర్‌కు ఈ అక్రమ మట్టి తవ్వకాలను తెలియజేస్తూ గ్రామస్థులు లేఖ రాశారు. పమిడిముక్కల మండలం గురజాడ గ్రామంలో వీరయ్య చెరువులో మట్టి తవ్వకం పనులను గాను జంపన పవన్ కుమార్‌కు టెండర్ ఖరారైంది. టెండర్ ఖరారులో పారదర్శకత లోపించిందని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ గ్రామ పంచాయితీ మట్టిటెండర్‌ను ఈనెల 13న రహస్యంగా ఓకే చేసింది. టెండర్ ప్రక్రియ కోసం కనీసం దండోరా, మైక్ ద్వారా ప్రచారం చేయకుండా పూర్తిచేశారు. అయితే టెండర్‌లో పాడుకున్న మొత్తాన్ని చెల్లించకుండా అధికారుల వద్ద నుంచి ఎటువంటి అనుమతులు పొందకుండా చెరువు తవ్వకం పనులు ప్రారంభమయ్యాయి. 14 నుంచే చెరువు తవ్వకం ప్రక్రియను ప్రారంభించారు. టెండర్ నియమాలకు విరుద్ధంగా చెరువు కట్టలు బలపరచకుండా మట్టిని బయటకు అమ్ముతున్నారని లేఖలో గ్రామస్థులు వెల్లడించారు. తవ్వకాన్ని పర్యవేక్షించవలసిన పంచాయతీ కార్యదర్శి కూడా పాటదారులతో కుమ్ముకయ్యాడని ఫిర్యాదు చేశారు. అక్రమంగా చెరువు తవ్వుతున్న వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తి కాపాడాలని జిల్లా కలెక్టర్‌కు గ్రామస్థులు లేఖ రాశారు.

# వీఆర్వో శివరామకృష్ణపై ఏసీబీ అధికారుల దాడి



వీరులపాడు జూన్ 16 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని అల్లూరు గ్రామ వీఆర్వో శివరామకృష్ణ గ్రా మానికి చెందిన ఓ రైతు భూమికి సంబంధించి మ్యూటేషన్ కోసం నాలుగు వేల రూపాయలు లంచం అడగగా ఆరైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడుఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులుశుక్రవారం వీఆర్వో శి వరామకృష్ణ 4000 రూపాయలు లంచం తీసుకుం టుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు ఈ దాడు ల్లో ఏసిపి డిఎస్పి శరత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొ న్నారు.

# 347 రోజులుగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట జూన్ 16 ప్రజాపాలన ప్రతినిధి:టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో గత మూడు వందల నలభై ఏడు రోజు లుగా అన్న క్యాంటీన్ కొనసాగిస్తున్నారు అదే క్ర మం లో శుక్రవారం కూడా ఈ కాంటీన్ ని నిర్వహించి అనే కమంది అన్నార్తులకు ఆహారాన్ని అందజేశారు అన్న క్యాంటీన్లోశుక్రవారం 619మంది భోజనం చేశారు.శు క్రవారం టిడిపి జాతీయ కోశాధికారి మాజీ ఎ మ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారుఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ రాం సాయి ప్రసాద్, మైనేని రాధాకృష్ణల ఆధ్వర్యంలో ప్రా రంభిం చారుఈ కార్యక్రమంలో కేలి నాగేశ్వరరావు, బి.వి. ఎల్, షేక్ అక్బర్, షేక్ షరీఫ్, సయ్యద్ ఉమర్, ఎస్ .ఎల్.టి.స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ ముఖ్యమంత్రి కావడం ఖాయం: బొమ్మిడి నాయకర్





నరసాపురం, జూన్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) :జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ప్రజలలో పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేక వైసీపీ నాయకులు ఆయనపై విమర్శలు చేస్తున్నారని దీనిని ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికలలో ప్రజలు రాష్ట్రంలో వైసీపీకి తగిన బుద్ధి చెబుతారని జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ చైర్మన్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ అన్నారు. స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ మత్స్యకారులను జగన్ ప్రభుత్వం మభ్యపెడుతుందని రాష్ట్రంలో మత్స్యకారులకు ఎంతో మేలు చేశామని చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం వారికి చేసిందేమీ లేదని విమర్శించారు. నియోజవర్గంలో తలపెట్టిన ఆక్వా యూనివర్సిటీ నిర్మాణం ఒక మెట్టు కూడా కదల్లేదని తీరంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం అంటూ గాల్లో పేక మేడలు కట్టారని ఆయన ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ మాత్రమే మత్స్యకారులకు తగిన న్యాయం చేస్తారని మత్స్యకారుల కుటుంబాలలో వెలుగులు నింపడమే జనసేన పార్టీ లక్ష్యమని నాయకర్ స్పష్టం చేశారు. తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను విమర్శిస్తున్న మంత్రులు నోరు అదుపులో పెట్టుకోవాలని లేనిపక్షంలో వారు తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈనెల 24, 25వ తేదీలలో నరసాపురం నియోజకవర్గంలో జరగబోయే వారాహి యాత్రను జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. రానున్న కాలంలో పవన్ ముఖ్యమంత్రి కావడం తథ్యమని దానిని ఎవరూ ఆపలేరని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజానాడి జనసేన పార్టీ వైపే ఉందని రానున్న రోజుల్లో తప్పకుండా జనసేన ప్రభుత్వం అధికారుల్లో వస్తుందని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఆయన పార్టీ నాయకులతో కలిసి వారాహి యాత్ర పోస్టరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, మహిళా నేతలు, జన సైనికులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అర్జీ



పుంగనూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జూన్ 12వ తేదీ పుంగనూరు శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ అటవీ విద్యుత్ శాఖ మంత్రివర్యులు డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారికి ఎస్సీ ఎస్టీ బీసీ క్రిస్టియన్ మైనారిటీ నాయకులు విగ్రహం ఏర్పాటుకు అర్జీ సమర్పించగా సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఇవ్వటం జరిగింది అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు మెరుగు నాగార్జున వారికి సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా నిధుల కొరకు అర్జీ సమర్పించగా సానుకూలంగా స్పందిస్తూ అధికారులకు ఇవ్వటం జరిగింది ఈరోజు శుక్రవారం గంటలకు మండల రెవెన్యూ తాసిల్దార్ గారు ఎస్ మాధవ రాజు మండల సర్వే గుణశేఖర్ వాళ్ళ సిబ్బందిని రెవెన్యూ సెక్రెటరీ నాగేందర్ రెడ్డి గుర్రపును స్థలాన్ని పరిశీలించి చూపించమని ఆదర్శ లీడర్ వారు స్థలాన్ని పరిశీలించి చూపించారు అదేవిధంగా మండల నిధులతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ఎంపీపీ గాజల్ రామ్మూర్తి గారికి సమర్పించిన వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ సహకరిస్తామని తెలియజేశారు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వైసిపి ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నగారికి సహకారంతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమానికి గౌడపల్లి అంబేద్కర్ భవన అధ్యక్షులు బ్యాంక్ రెడ్డప్ప కూర కొత్త శ్రీనివాసులు పూల శ్రీనివాసులు చెక్కల గంగాధరం గోవిందు జి కృష్ణమూర్తి ఆములుగుంట వేణు వాసు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ క్రిస్టియన్ నాయకులు తాసిల్దార్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# వార్డులో మౌలిక వసతులు కల్పనే జగనన్న ప్రభుత్వ లక్ష్యం: నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి జూన్ 16: వార్డులో మౌలిక వసతల కల్పనే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె ఎనిమిదవ జోన్ 90 వ వార్డు పరిధిలోని లక్ష్మీనగర్, కాకాని నగర్, విమాననగర్ తదితర ప్రాంతాలలో సుమారు రూ. 45.48 లక్షలతో సిసి రోడ్లు, సిసి కాలువల నిర్మాణానికి పశ్చిమ నియోజకవర్గం సమన్యకర్త ఆడారి ఆనంద్, వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విశాఖ నగరం ఎంతో అభివృద్ధి చెందుతుందని జీవీఎంసీ పరిధిలో ప్రతి వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసామన్నారు. వార్డు కార్పొరేటర్ విన్నపం మేరకు 90 వార్డులో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, లక్ష్మీ నగర్ లో రూ. 17.2 0 లక్షల వ్యయంతో సీసీ డ్రైన్ నిర్మాణానికి, కాకానినగర్ లో రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి, విమాన నగర్ లో రూ. 18.28 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు. అలాగే రానున్న రోజుల్లో వార్డులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, కార్యనిర్వహణ ఇంజనీర్ సంతోషి కుమారి, సహాయ ఇంజనీరు, సచివాలయం సెక్రటరీలు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించిన పాలపర్తి వెంకటేశ్వర్లు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 16 (ప్రజాపాలన ప్రతినిధి)ఏపీ గిరిజన కో-ఆపరేటివ్ రాష్ట్ర డైరెక్టర్ గా పట్టణానికి చెందిన 9వ వార్డు మాజీ కౌన్సిలర్ పాలపర్తి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు ఈ మేరకు సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర సెక్రటరీ కాంతిలాల్ దండే గారు బుధవారం జీవో నెంబర్ 198 ను విడుదల చేశారు పాలపర్తి వెంకటేశ్వరరావు వైఎస్ఆర్సిపి ఏర్పాటు దగ్గర నుండి పార్టీలో కొనసాగుతూ 2014లో నిర్వహించిన పురపాలక ఎన్నికల్లో తొమ్మిదో వార్డ్ గిరిజన కౌన్సిలర్ గా ఎన్నికయ్యారు ఆ తర్వాత మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడిగా నిర్వహించారు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో తనకు డైరెక్టర్ పోస్ట్ లభించినట్లు తెలిపారు,రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి కోసం తన వంతు సహాయం సహాయ సహకారాలు అందజేస్తానని చెప్పారు,తనను నియమించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి,ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఎమ్మెల్యే గారి కార్యాలయంలో ఈరోజు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల ఎజ్రా కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# విధుల్లోకి నూతన ఉపాధ్యాయులు



రాజు పాలెం ప్రజాపాలన :కొండ మోడు పరిధిలోని వీరమ్మ కాలనీలో ఎంపీపీ ఎస్ పాఠశాల నందు నూతనంగా ఉపాధ్యాయులుగా విధుల్లో చేరిన శుభ సందర్భంగా దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వారికి శాల వాలతో సత్కరించి దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జ్ఞాపకాన్ని అందజేశారు ఈ సందర్భంగా రాజుపాలెం వైయస్సార్ పార్టీ కన్వీనర్ అనుపాలెం సొసైటీ చైర్మన్ ఏపూరి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని ఈ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు అందరు కూడా పేద కుటుంబాలు చెందిన చిన్నారులని అదేవిధంగా ఎక్కువమంది విద్యార్థులు అనాథాశ్రమలో ఆశ్రమం పొందుతూ ఈ పాఠశాలలో చేర్పించడం జరిగిందని ఈ విద్యార్థులకు తల్లిదండ్రుల లేకపోయినా మరియు తల్లిదండ్రులకు దూరం ఉన్న ఉపాధ్యాయులు ప్రత్యేకమైన శ్రద్ధ చూపించి వారి భవిష్యత్తుకి మంచి పునాదులు వెయ్యాలని ఆయన కోరారు రాజుపాలెం జడ్పిటిసి దొంతి రెడ్డి సునీత శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇద్దరు ఉపాధ్యాయులతో ప్రారంభమైన పాఠశాల మరో ఇద్దరు ఉపాధ్యాయులు రావటం ఆనందదాక విషయమని ఆయన అన్నారు అనంతరం జగనన్న విద్యా కానుక కిట్టుల్ని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కొండమోడు ఎంపిటీసీ మేరీ సుజాత దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ గరికపాటి శంకర్రావు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి ఉపాధ్యాయులు శ్రీనివాసరావు తోటకూరి ఆంజనేయులు బాలు విద్యా కమిటీ చైర్మన్ మాధవ దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆశ్రమం సూపర్వైజర్ షేక్ వ లియా బి. విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసిన వీఆర్వో పోలీస్ స్టేషన్ కు తరలింపు



నందిగామ జూన్ 16 ప్రజా పాలన ప్రతినిధి:ప్రభుత్వం గొప్ప ఉద్దేశంతో పేద ప్రజలకు రూపాయికి కిలో బి య్యాన్ని అందిస్తూ వస్తున్నారు కానీ అక్రమార్కులు దీన్ని ఆసరాగా చేసుకొని పేదవారి తినే బియ్యాన్ని వారికి అండకుండా పది రూపాయల వరకు కిలోకి కొనుగోలు చేసి ఇక్కడ నుంచి వేరే ప్రాంతాలకి పోర్టు ద్వారా తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్న వై నం గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతూనే ఉంది ప్రస్తుతం కూడా ఆగలేదు అధికారులు ఎన్ని లారీలను అరెస్టు చేసినా బియ్యం అమ్మకందారులు మరల ఏ దో ఒక రూపంలో ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తూనే ఉ న్నారు పూర్తిగా మీ బియ్యం అక్రమ బియ్యం వ్యాపారాన్ని అడ్డుకట్ట వేయడం అనేది ఎవరికి సాధ్యపడ టం లేదు ఎన్ని అరెస్టులు ఎన్ని దాడులు ఎన్ని వాహ నాలని సీజ్ చేసిన మరొక వాహనంతో ఈ వ్యాపారా న్ని కొనసాగిస్తున్నారు.శుక్రవారం అంబరుపేట గ్రామం నుండి జయంతి అక్రమంగా తరలిస్తున్న%ూ్రా16ౌూ% 1096 గల రేషన్ బియ్యం వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారురేషన్ బియ్యం తరలిస్తున్న ట్లు సమాచారం రావడం తో ఆడుకున్న అంబరుపేట వి ఆర్ ఓ అప్పారావురేషన్ బియ్యం తరలిస్తున్న వా హనాన్ని పోలీస్ స్టేషన్ కి తరలించారుడ్రైవర్ ని వి చారణ చేసి కేసు నమోదు చేసిన పోలీసులు. ఈ ప్రాంతంలో ఎక్కువగా పీడీఎస్ రైస్ ని అక్రమంగా వ్యాపారం చేసేది గత కొన్ని సంవత్సరాలుగా జయంతి డాన్ సత్యంగా గుర్తింపు ఉన్నది అయితే ఈ బియ్యం కూడా అతనికి సంబంధించినవేనని పలువురు గుస గుసలాడుతున్నారు ఎవరిది అనేది విచారణలో తే లాల్చి ఉంది

# బిజెపి ఆధ్వర్యంలో ఉమేష్ వరుణ్ కుఘన సత్కారం



నందిగామ జూన్ 16 ప్రజాపాలన ప్రతినిధి ఇటీవల ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఏపీ ఎం సెట్ ఫలి తాలలో పట్టణానికి చెందిన ఉమేష్ చంద్రకు మొదటి ర్యాంకు వచ్చింది. నందిగామ ప్రాంతానికి చెందిన ఉ మేష్ వరుణ్ ఎంసెట్ ఫలితాల్లో మొదటి ర్యాంకు సాధించినందుకుగాను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆయ న్ను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తొర్లకొండ సీతారామయ్య పట్టణ అధ్యక్షుడు పులిపాటి లక్ష్మణరావు జిల్లా కార్యదర్శి బోనం రామిరెడ్డి ఊటుకూరు వెంకట సత్యనారాయణ గుప్తావందేమాతరం అశోక్ మాలెపు శ్రీనివాసరావు కేతేపల్లి ప్రసాదు చల్ల వెంకట నరసయ్య భారతి పబ్బతి ప్రసాదు వీరాచారి ముక్క పాటి నరసింహారావు రామిరెడ్డి కోట సూర్యం తదిత రులుపాల్గొ న్నారు




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 17, జూన్ 2023

# క్రికెట్ బోర్డ్ తక్షణ కర్తవ్యం

'నేనులసిపోయాను, కొంత విశ్రాంతి అవసరం' అని ప్రముఖ భారతీయ క్రికెటర్ ఒకరు అన్నారు. ఈ ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్ మధ్య రోజుల్లో నాతో వ్యక్తిగతంగా మాట్లాడుతూ ఆ సుప్రసిద్ధ క్రికెటర్ ఆ మాట అన్నారు. ఆయన అలా అనడం నన్ను చకితుడిని చేసింది. 'మరి, కొన్ని మ్యాచ్‌ల వరకు ఆడకుండా ఉండేందుకు అనుమతి ఇవ్వాలని మీరు మీ ఫ్రాంచైజ్‌ని ఎందుకు అడగలేదు' అని ప్రశ్నించాను. నేను అలా ప్రశ్నిస్తానని ఆయన ఊహించలేదు. 'సరే, మీరు కోరుకున్న విధంగా వెసులుబాటు పొందేందుకై, జోక్యం చేసుకోవాలని బీసీసీఐ (భారత క్రికెట్ నియంత్రణ మండలి)ను అడిగివుండవల్సింది' అని కూడా నేను సూచించాను. 'క్రికెటర్ల పక్షాన బీసీసీఐ నిలబడగలదని మీరు నిజంగా భావిస్తున్నారా? ఫ్రాంచైజ్ యజమానుల కంటే క్రికెట్ బోర్డ్ ప్రగతిశీలంగా వ్యవహరిస్తుందా? మనం ఇండియాలో ఉన్నాము కానీ బ్రిటన్ లేదా ఆస్ట్రేలియాలో లేము కదా' అని ఆయన విస్మయకర స్వరంతో అన్నారు. భారతీయ క్రికెట్ జట్టు ఇటీవల ఒక ప్రధాన అంతర్జాతీయ టోర్నమెంట్‌లో మరోసారి ఓడిపోయింది. ఎందుకు పరాజయం పాలయ్యామన్న విషయమై నిశిత విశ్లేషణలు ప్రారంభమయ్యాయి. ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌లో ఆస్ట్రేలియాకు వ్యతిరేకంగా ఆటస్థలంలో తీసుకున్న నిర్ణయాలపై పలువురు తమ దృష్టిని కేంద్రీకరించారు. టాస్‌ను గెలిచి ఫీల్డింగ్‌ను తీసుకోవడంలో భారత్ తప్పు చేసిందా? ఆర్.అశ్విన్ లాంటి అత్యుత్తమ బౌలర్‌ను జట్టులోకి ఎందుకు తీసుకోలేదు? మన బౌలర్లు, బ్యాటర్లు ఎక్కడెక్కడ, ఏ విధంగా తప్పులు చేశారు? ఇత్యాది ప్రశ్నలు చర్చలోకి వస్తున్నాయి. ఈ ప్రశ్నలను అందరూ ప్రస్తావిస్తున్నారు. వాటికి సమాధానమేమిటో వారికి బాగా తెలుసుగానీ ఎవరికి వారు చెప్పడం లేదు. వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు మన జట్టు సరైన విధంగా సంసిద్ధమవలేదు అన్నదే ఆ సమాధానం. అవును, ఆ పోటీకి సన్నద్ధంగా మన జట్టు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ చాంపియన్‌షిప్‌కు పోటీపడిన సమయాన్ని రాబోయే టెస్ట్ మ్యాచ్‌లకు సంసిద్ధమవడానికి ఉపయోగించుకుని ఉంటే బాగుండేదని సారథి రోహిత్ శర్మ సరిగానే చెప్పారు.డబ్ల్యూటీసీ ఫైనల్‌లో నిర్ణయాత్మక ఇన్నింగ్స్ ఆడిన ఇరువురు ఆస్ట్రేలియన్ ఆటగాళ్లు స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్‌లు ఈ ఏడాది ఐపీఎల్‌లో పాల్గొనకపోవడం గమనార్హం. బౌలర్ స్కాట్ బొలాండ్ ఇప్పుడు పూర్తిగా టెస్ట్ మ్యాచ్‌లపైనే తన దృష్టిని కేంద్రీకరించారు. సారథి ప్యాట్ కమిన్స్ అయితే లాభదాయకమైన ఐపీఎల్ కాంట్రాక్టును వదులుకుని రాబోయే టెస్ట్ మ్యాచ్‌లలో తమ దేశానికి విజయం సాధించడానికి నిబద్ధమయ్యాడు. ఆస్ట్రేలియాకు చెందిన ఇతర బౌలర్లు కూడా ఇదే రీతిలో టెస్ట్ మ్యాచ్‌లపైనే తమ దృష్టిని కేంద్రీకరించారు. ఒక్క చటేశ్వర్ పుజార మినహా భారత జట్టులోని ప్రతీ ఒక్కరూ ఐపీఎల్‌లో ఆడారు. ఆస్ట్రేలియన్ ఆటగాళ్లు డేవిడ్ వార్నర్, కామెరూన్ గ్రీన్ మాత్రమే ఈ ఏడాది ఐపీఎల్ వేడుకలో పాల్గొన్నారు. అంతర్జాతీయ మ్యాచ్‌ల షెడ్యూల్ నిర్ణయం తమ చేతుల్లో లేదని, ఆ అధికారం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కు మాత్రమే ఉందని బీసీసీఐ అధికారులు చెబుతుంటారు. ఇది కొంతవరకు మాత్రమే నిజం. క్రికెట్ ప్రపంచంలో ఒక సూపర్ పవర్‌గా చెలామణీ అవుతున్న బీసీసీఐకి, ఐసీసీ నిర్ణయాలను ప్రభావితం చేయగల శక్తి ఉన్నదనడంలో సందేహం లేదు. అంతర్జాతీయ టెస్ట్ మ్యాచ్‌ల ద్వారా వచ్చే ఆదాయంలో అధిక భాగాన్ని దబాయించి అడిగి తీసుకుంటున్న బీసీసీఐ, ఒక మ్యాచ్ షెడ్యూల్‌ను ఆటగాళ్లకు అనుకూలంగా నిర్ణయించే విషయంలో తన నిస్సహాయతను వ్యక్తం చేస్తోంది! నిజమేమిటంటే డబ్బును ఎలా ఆర్జించాలో బీసీసీఐకి బాగా తెలుసుబీ అయితే ఆ డబ్బును క్రికెట్ ఆటకు మరింత సమున్నత భవిష్యత్తును నిర్మించేందుకు ఎలా మదుపు చేయాలో ఆ 'సూపర్ పవర్'కు తెలియదు. ఇప్పుడు క్రికెట్ ఒక విశిష్ట త్రికం. టెస్ట్ క్రికెట్, వన్డే ఇంటర్నేషనల్, టి 20 ఫార్మాట్‌లే ఆ త్రికం. ఈ మూడు క్రికెట్ ఫార్మాట్ల అవసరాలు పూర్తిగా భిన్నమైనవి. నాటకీయత నెమ్మదిగా వెల్లడయ్యే టెస్ట్ క్రికెట్ మధురమైన మధిర లాంటిది అయితే ఉన్మాదకరమైన వేగంతో కూడిన టి 20 ఒక శీతల పానీయం లాంటిది. ఈ రెండు ఫార్మాట్ల మధ్య ఒక సమతౌల్యత సాధించగలగడం అంత తేలిక కాదు. బీసీసీఐలోని పెద్దలు మిగతా ఫార్మాట్ల కంటే భారీ ఆదాయాన్ని తీసుకువచ్చే ఐపీఎల్ వైపే మొగ్గారని చెప్పేందుకు పలు ఆసక్తికరమైన కథనాలు ఉన్నాయి. 2008లో 'క్రికెటైన్‌మెంట్'లో ఒక ప్రయోగంగా ప్రారంభమైన టి 20 ఇప్పుడొక సామూహిక వినోదంగా పరిణమించింది. అసంఖ్యాక క్రికెట్ అభిమానులు ఐపీఎల్ మ్యాచ్‌లను ఆదరిస్తున్నారు. బీసీసీఐకి అపరిమిత ఆదాయమూ సమకూరుతోంది.టెస్ట్ క్రికెట్‌లోని సౌందర్యాత్మకతను నేను ఎంత ప్రగాఢంగా అభిమానిస్తున్నప్పటికీ ఐపీఎల్ గొప్పదనాన్ని సంశయించను. అది టీ 20 ఫార్మాట్ క్రికెట్‌ను సరికొత్తగా ఆవిష్కరించింది. ఆటస్థలానికి ఆవల క్రికెట్‌ను అపూర్వంగా మార్చి వేసింది. కూలీగా ప్రారంభమైన వారు కోటీశ్వరుడు స్థాయికి ఎదిగేందుకు అది అద్భుత అవకాశాలను కల్పిస్తోంది. ఈ తరం భారతీయుల మహా స్వప్నంలో భాగమైన అటువంటి అసాధారణ ఉన్నతి సుసాధ్యమేనని ఐపీఎల్ స్ఫూర్తిదాయక ఉదంతాలు ఏటా విశదం చేస్తున్నాయి. రింకూ సింగ్ విజయ గాథే ఇందుకొక ఉదాహరణ. క్రీడాక్షేత్రం ఎల్లలు దాటిపోయేలా బంతిని కొట్టగల రింకూ బ్యాటింగ్ నైపుణ్యాలు అతని కుటుంబానికి ఆర్థిక భద్రతను కల్పించి, సామాజిక గౌరవాన్ని పెంపొందించాయి. ఐపీఎల్ ద్వారా క్రికెటర్లు తమ ఆర్థిక విలువను పెంపొందించుకుంటున్నారు. ఆ టోర్నమెంట్ సాఫల్యాన్ని మరీ మరీ ప్రస్తుతించేందుకు ఈ ఒక్క కారణం చాలదూ?అయితే బ్యాంకులో నిల్వ చేసుకున్న మొత్తాలే ఆటల పరమార్థమా? కానేకాదు. జాతి ప్రతిష్ఠ, జాతీయ ఆత్మగౌరవానికి ప్రతీకలు క్రీడా సంబంధిత ప్రతిభా పాటవాలు. ఈ విషయంలో క్రికెట్ గొప్పదనం గురించి మరి చెప్పవలసినదేముంది?. క్రికెట్ ఫ్రాంచైజ్‌లకు, తమ వాణిజ్య ఒప్పందాల కంటే దేశ ప్రతిష్ఠ పెంపుదలే లక్ష్యం కావాలి. దేశ పేరు ప్రఖ్యాతులను మరింతగా ప్రకాశింపచేస్తుందనే క్రికెట్, మరీ ముఖ్యంగా టెస్ట్ క్రికెట్ తన అసాధారణ చరిత్ర, స్ఫూర్తిదాయక సంప్రదాయాలతో క్రీడారంగ చరిత్రలో ఒక ప్రముఖ స్థానాన్ని పొందింది. 1983లో ప్రపంచ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో భారత్ విజయం ఇన్ని సంవత్సరాల తరువాత నేటికీ అసంఖ్యాక క్రికెట్ అభిమానుల మదిలో పచ్చని స్మృతిగా ఉన్నది. 2011 ప్రపంచ కప్ పోటీలో తుది విజయానికి విశేషంగా దోహదం చేసిన మహేంద్ర సింగ్ ధోనీ ప్రశస్త బ్యాటింగ్ దృశ్యాలను వీక్షించేదుకు రాబోయే తరాలవారు కూడా తప్పక విశేష శ్రద్ధాసక్తులు చూపుతారు.ఒక ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ మిమ్మలను ఉత్తేజపరుస్తుందిబీ ఎంతగానో ఆహ్లాదపరుస్తుంది. మీ మనస్సును రంజింపచేస్తుంది. అయితే అది మీలో దేశభక్తి ప్రపూరిత భావాలను కలిగిస్తుందా? లేదు. కనుక వివిధ ఫార్మాట్ల క్రికెట్ విషయంలో బీసీసీఐ తన ప్రాథమ్యాలను పునర్ నిర్దేశించుకోవాలి. టెస్ట్ క్రికెట్‌లో భారత్ తరఫున ఆడడమనేది వైయక్తిక ఆటగాళ్ల క్రీడా ప్రతిభకు సర్వోత్కృష్ట గౌరవంగా భాసిల్లేందుకు బీసీసీఐ సంకల్పించాలి.

# తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్న రేపటి పౌరులు

## విద్యార్థుల ఆత్మహత్యలు నివారించలేమా..?

గత కొన్ని రోజులుగా, ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం వార్తలు, కథనాలు ప్రధాన స్రవంతి మీడియాలో సాధారణమైనాయి. మెడికల్ కాలేజీలు, ఐఐటీల వంటి ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్‌లు, ప్రైవేట్ కాలేజీల నుంచి ఇలాంటి సంఘటనలు నమోదవుతున్నాయి. విద్యాపరమైన ఒత్తిడిని, అధ్యాపకులు, సిబ్బంది, ఇతర విద్యార్థుల వేధింపులు, పరీక్షలలో పేలవమైన పనితీరు వంటివి విద్యార్థులు ఉద్దేశపూర్వకంగా తమ జీవితాలను ముగించడానికి కారణాలు. భారతదేశంలో ప్రపంచవ్యాప్తంగా యువత మరణాలకు ఆత్మహత్యలు ప్రధానంగా ఉంటున్నది. యువత తీవ్ర మానసిక సామాజిక ప్రభావాలను కలిగి ఉందని మానసిక శాస్త్రవేత్తలు అధ్యయనాలు చెబుతున్నాయి, ఇది ముఖ్యంగా యువత, మహిళలు, రైతులు, అసంఘటిత రంగంలోని కార్మికులు ఎక్కువగా ఉన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో భారతదేశంలో ప్రమాద మరణాలు ఆత్మహత్యలు నివేదికలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత పోలీసు విభాగాలు సేకరించిన డేటా ఆధారంగా దేశంలోని ఆత్మహత్యలపై సమగ్ర డేటా ఉంది. ఏడిఎస్ఐ నివేదిక ప్రకారం, 2017 నుంచి భారతదేశంలో ఆత్మహత్యల సంఖ్య ఆత్మహత్యల రేటు గణనీయంగా పెరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్ ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలను ప్రకటించిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో పదకొండు మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ట్రిపుల్ ఐటి బాసర లో రెండు రోజులల్లో ఇద్దరు విద్యార్థులు చనిపోయారు, బాచుపల్లి నారాయణ కళాశాలలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకుంది. భారతదేశంలోని ప్రముఖ కళాశాలల్లో ఆత్మహత్యలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం సత్వరమే చర్యలు చేపట్టాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లోని వివిధ క్యాంపస్‌లలో ఈ ఏడాది ఎనిమిది విద్యార్థులు అనుమానాస్పద ఆత్మహత్యల్లో మరణించారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో భారతదేశంలోని ప్రమాద మరణాలు ఆత్మహత్యలు నివేదిక ప్రకారం, భారతదేశంలో 2021లో 13,000 మంది విద్యార్థులు ప్రతిరోజూ 35 కంటే ఎక్కువ మంది చనిపోయారు, 2020లో 12,526 మరణాల నుండి 4.5 శాతం పెరిగింది. 10,732 ఆత్మహత్యలలో 864 "పరీక్షలో వైఫల్యం" కారణంగా ఉన్నాయి. 2021లో విద్యార్థుల ఆత్మహత్యల మరణాల సంఖ్య 4.5 శాతం పెరిగిందని ఎన్ఆర్సిబి తాజా డేటా చూపిస్తుంది. రీజినల్ చైల్డ్ అండ్ అడల్ట్ ఇన్స్టిట్యూట్ డాక్టర్లు తమ నివేదికలో మానసిక ఆరోగ్య సమస్యలకు సంబంధించిన కళంకం ఉందని తెలియచేస్తున్నారు. చాలా సార్లు వ్యక్తులు వృత్తిపరమైన సహాయాన్ని




సంప్రదించలేరు. కాబట్టి, అటువంటి దృష్టాంతంలో ప్రభుత్వ హెల్ప్‌లైన్‌లు స్వచ్ఛంద సంస్థలు హెల్ప్‌లైన్‌లు చాలా సహాయకారిగా ఉన్నాయి. అవి పూర్తిగా ఉచితం సులభంగా యాక్సెస్ చేయగలవు పిల్లలు ఈ ఎమర్జెన్సీ నంబర్‌లను నోట్‌లో ఉంచుకోవచ్చు. ఆత్మహత్యల నివారణకు స్వచ్ఛంద సేవ సంస్థలు సంజీవని స్నేహ ఉన్నాయి, వారి వెబ్‌సైట్‌లో సరైన సమయాలు భాషలు ఉన్నాయి. మానసిక ఒత్తిడి భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడానికి చాలా వ్యూహాలు ఉన్నాయి. ఒత్తిడిని కలిగించే విషయాలను గుర్తుంచుకుంటే సరైన మార్గాలను కనుగొనవచ్చు, సరైన కోపింగ్ మెకానిజమ్‌లను గుర్తించడం. ఆరోగ్యకరమైన నిద్ర చక్రం చాలా ముఖ్యమైన విషయం. అధిక ఒత్తిడి ఆందోళన వ్యవహరించడంతో సహాయపడే అనేక గ్రౌండింగ్ వ్యాయామాలు ఉన్నాయి,

యువతలో మరణానికి నాల్గవ ప్రధాన కారణం అయిన ఆత్మహత్యలు దేశంలో ఆందోళనకరమైన సమస్యగా తయారయింది, 65 శాతం మంది ప్రజలు 35 ఏళ్ల లోపు ఉన్నారు. ఇది మరణాలకు ప్రధాన కారణాలలో ఒకటి. ఆత్మహత్యల నివారణ పై జాతీయ విధానం అనేది సాధారణంగా ఆరోగ్యం, ముఖ్యంగా మానసిక ఆరోగ్యం పట్ల భారతదేశం యొక్క నిబద్ధతను నెరవేర్చడానికి అలాగే ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి ఒక అత్యవసరమైన చర్య. ఆత్మహత్య ప్రమాదాన్ని పెంచే కారకాలు ఏమిటి?

విద్యాపరమైన ఒత్తిడి: తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజం నుండి అధిక అంచనాలు అధిక ఒత్తిడికి పరీక్షలలో బాగా రాణించాలనే ఒత్తిడికి దారితీస్తాయి. విజయం సాధించాలనే ఈ ఒత్తిడి కొంతమంది విద్యార్థులకు విపరీతంగా ఉంటుంది, ఇది వైఫల్యం మరియు నిస్సహాయ భావాలకు దారితీస్తుంది. డిప్రెషన్, యాంగ్జయిటీ, బైపోలార్ డిజార్డర్ వంటి మానసిక ఆరోగ్య సమస్యలు విద్యార్థుల ఆత్మహత్యలకు దోహదం చేస్తాయి. ఒత్తిడి, ఒంటరితనం మద్దతు లేకపోవడం వల్ల ఈ పరిస్థితి మరింత తీవ్రమవుతాయి. ఎడ్యుకేషనల్ హబ్‌లలో ఉన్న చాలా మంది విద్యార్థులు చాలా దూరం నుండి వచ్చి వారి కుటుంబాలు స్నేహితులకు దూరంగా నివసిస్తున్నారు. ఇది ఒంటరితనం, ఒంటరితనం యొక్క భావాలకు దారి తీస్తుంది, ఇది తెలియని పోటీ వాతావరణంలో ఎదుర్కోవడం చాలా కష్టం.ఆర్థిక ఆందోళనలు: ట్యూషన్ ఫీజులు లేదా జీవన వ్యయాలను భరించలేకపోవడం వంటి ఆర్థిక ఇబ్బందులు విద్యార్థులకు తీవ్ర ఒత్తిడిని ఆందోళనను కలిగిస్తాయి. ఇది నిస్సహాయత మరియు నిరాశ భావాలకు దారి తీస్తుంది. ఆన్‌లైన్ వేధింపులు సర్వసాధారణంగా మారుతున్నాయి విద్యార్థుల ఆత్మహత్యలకు దోహదం చేస్తాయి. సైబర్ బెదిరింపు వేధింపులు, సైబర్‌స్టాకింగ్ లేదా సోషల్ మీడియా ద్వారా బెదిరింపు వంటి అనేక రూపాలను తీసుకోవచ్చు.పదార్థ దుర్వినియోగం: మత్తుపదార్థాల దుర్వినియోగం, మద్యం దుర్వినియోగం విద్యార్థుల ఆత్మహత్యలకు దోహదపడతాయి. పదార్థ దుర్వినియోగం మానసిక ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు చట్టపరమైన సమస్యలకు దారి తీస్తుంది, ఇవన్నీ విద్యార్థులకు విపరీతంగా ఉంటాయి.

సంబంధ సమస్యలు: బంధుత్వ సమస్యలు, విడిపోవడం, కుటుంబ కలహాలు స్నేహ సమస్యలు కూడా విద్యార్థులు ఆత్మహత్యలకు దోహదం చేస్తాయి. ఇంటి నుండి దూరంగా ఉన్న పరిమిత మద్దతు ఉన్న విద్యార్థులకు ఈ సమస్యలను ఎదుర్కోవడం చాలా కష్టం. మద్దతు లేకపోవడం: ఎడ్యుకేషనల్ హబ్‌లలోని చాలా మంది విద్యార్థులు కష్టపడుతున్నప్పుడు సహాయం కోసం చేరుకోవడానికి ఇష్టపడరు. ఈ మద్దతు లేకపోవడం నిస్సహాయత నిరాశ భావాలకు దారి తీస్తుంది.

ఆత్మహత్యలను నివారించడానికి ఏమి చేయాలి?

మానసిక ఆరోగ్య సేవలు మరియు కౌన్సెలింగ్ సేవలు, సహాయక బృందాలు మనోవిక్షేప సేవలు వంటి వనరులను విద్యార్థులకు అందించడం ఆత్మహత్యలను నిరోధించడంలో సహాయపడుతుంది. అలాగే, పాఠశాలలు విశ్వవిద్యాలయాలు తప్పనిసరిగా ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులకు మానసిక ఆరోగ్య ప్రథమ చికిత్సలో శిక్షణ ఇవ్వాలి. మానసిక ఆరోగ్యం పట్ల సానుకూల దృక్పథాన్ని స్వీకరించడం:

మానసిక ఆరోగ్యం ఆత్మహత్యల గురించి బహిరంగ చర్చల ద్వారా మానసిక ఆరోగ్యం సహాయం కోరడం పట్ల సానుకూల దృక్పథాలను కూడా ప్రోత్సహించాలి.

వ్యక్తిత్వ వికాసానికి సమగ్ర విధానాన్ని తీసుకోవడం ద్వారా, విద్యాసంస్థలు విద్యార్థులు విద్యాపరంగా మానసికంగా అభివృద్ధి చెందడానికి సహాయపడే సహాయక మరియు సమగ్ర వాతావరణాన్ని సృష్టించగలవు ఆత్మహత్యలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.ఒత్తిడి భావోద్వేగాలకు సానుకూల అవుట్‌లెట్ అందించడం ద్వారా విద్యా కేంద్రాలలో ఆత్మహత్యలను నివారించడంలో క్రీడలు ప్రధాన పాత్ర పోషిస్తాయి, అలాగే ఆత్మగౌరవం విశ్వాసాన్ని పెంచుతాయి. విద్యార్థుల మొత్తం శ్రేయస్సును మెరుగుపరచడానికి ఒత్తిడి, ఆందోళన నిరాశను తగ్గించడానికి పేదరికం, నిరాశ్రయం మరియు నిరుద్యోగం వంటి సామాజిక-ఆర్థిక కారకాలను పరిష్కరించాలి. కఠినమైన సైబర్ బెదిరింపు విధానాలను అమలు చేయడం ఆన్‌లైన్ వేధింపులపై కఠిన చర్యలు తీసుకోవడం విద్యార్థుల ఆత్మహత్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో సోషల్ మీడియా సైట్‌లను పర్యవేక్షించడం, సైబర్ బెదిరింపులకు సంబంధించిన విద్యను అందించడం సైబర్ బెదిరింపు లకు వ్యతిరేకంగా చట్టపరమైన చర్యలు తీసుకోవడం వంటివి ఉండవచ్చు. మాదకద్రవ్యాల దుర్వినియోగం నిరోధక కార్యక్రమాలను అమలు చేయడం వల్ల విద్యార్థుల ఆత్మహత్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. మాదకద్రవ్య దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం, వ్యసనంతో పోరాడుతున్న వారికి మద్దతు అందించడం డ్రగ్స్ ఆల్కహాల్‌కు ప్రాప్యతను తగ్గించడానికి చర్యలు తీసుకోవడం వంటివి ఇందులో ఉండవచ్చు. సానుకూల సంబంధాలు మరియు కనెక్షన్‌లను నిర్మించుకోవడానికి విద్యార్థులను ప్రోత్సహించడం, రిలేషన్షిప్ కౌన్సిలింగ్ సేవలను అందించడం సహాయం కోసం విద్యార్థులను ప్రోత్సహించడం ఆత్మహత్య ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. విద్యార్థులకు వారి కుటుంబాల నుంచి మద్దతు అందించడం ఆత్మహత్య ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కుటుంబాలకు మద్దతుగా వనరులను అందించడం వారి కుటుంబాలతో సంబంధాన్ని కొనసాగించడానికి విద్యార్థులను ప్రోత్సహించడం వంటివి కలిగి ఉండవచ్చు.

**డా. ముచ్చుకోట సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక**

# నీరు మన జీవనాధారం

క్యారెల్‌కు నాలుగు బిందెలు కట్టుకొని
పోరడు కస్తీగా సైకిల్ తొక్కంగ
సొమ్మసిల్లిన చైన్ కక్ష్య దాటిన చప్పుడు
బతుకు లంకెను పణం చేసింది
వాలిపోయిన భుజాల
వట్టి పోయిన ఆశలు
నడుం బొక్కలరిగి
వాకిలి కూలిన అక్క చెల్లెలు
వెన్ను వంగిన అమ్మా నాయ్నలనేమని
పలకరిస్తరు ?
దశాబ్దాలు దశాబ్దాలుగా
ఈ ఎడారుల సంచారంలో
వచ్చిపోయే నీటి భ్రమల కోసం
కాలుతున్న గచ్చు మీదా
కందెనింకిన గిరక మీదా
కాళ్లు తడవని నేలమీదా
ఆనని బొక్కెన వెక్కిరింపులు
సహించలేదా !
పుట్టుకకు చావుకూ
ముందే పుట్టిన ఈ నీటి బొట్టు
ఎవరి దురదృష్టమవుతున్నదని !
కలవరిస్తున్న నీటికన్ను నిప్పుల జ్వాల
తెగింపు భగీరథుని వాగ్దానం చేసింది
పరితపించే తాపసులకే ఎరుక
కూకటి వేరు గుబురులోకి పోయి
నీటి తుట్టెను కదిలించటం ఎట్లనో
ప్రవాహాన్ని మళ్లించడం ఎట్లనో
పారే నరాలను అనుసంధానం చేయటం
ఎట్లనో
పరితపించే తాపసులకే ఎరుక
కాలుష్యం చుక్కరాలని
ఊసుల కన్నులకు ఊరడింపు ఎట్లనో
పొక్కిలైన వాకిలిని
తలవంచిన మేఘాన్ని
వెన్నెలనుజి
పిలుచుకోవాలెట్లనో



ఎదురు చూపుల ఆత్రానికి
కడగండ్లు కడిగే మిషన్
కదన రంగాన కాలు దువ్వుకుంటూ
పరవళ్లు తొక్కుతున్నది
బతుకు ప్రధాన జీవనాధారం నీరు
ఉపరానంత ఆశలకు ప్రాణం పోస్తూ
వాకిట ఉదయిస్తున్నది
ఏ సూక్ష్మ కణాన్ని శోధించు
మళ్లి పోయిన ఊటలన్నీ ఒకటొకటిగా
బతుకు జలాశయంలోకి చేరుకుంటున్న
జీవ నదుల సవ్వడులే
ఉప్పొడి పులకిస్తున్న
ఆనందాల బాష్పధారలే
రెండు కొలుకుల రెప్పల నిండా
తెలంగాణమంత
హరివిల్లులై పూచే పూలదండలే.

**బెల్లంకొండ సంపత్ కుమార్**

## మంద మాణిక్యరావుకు డాక్టరేట్ ప్రదానం



నరసాపురం, జూన్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక వై ఎన్ కళాశాలలోని డాక్టర్ సి.ఎస్.రావు పి.జి. సెంటర్ ఎంబీఏ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్న మంద మాణిక్యరావుకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డాక్టరేటును ప్రదానం చేసారు. నరసాపురం పరిసర ప్రాంతాలలోని లేసు క్లస్టర్లలో పనిచేస్తున్న మహిళల పని పరిస్థితులు, వారి జీవనవిధానంపై చేసిన పరిశోధనకుగాను ఈ డాక్టరేటును ప్రదానం చేసారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ బట్టు నాగరాజు పర్యవేక్షణలో మంద మాణిక్యరావు ఈ పరిశోధన చేపట్టారు. ఈ సందర్భంగా వై.ఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు, అటానమస్ గవర్నింగ్ బాడీ మెంబర్ ఆర్.వి. సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పి.వి.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. కనకారావు, కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీ రామకృష్ణ, సి.ఎస్.ఎన్ పీజీ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. చింతారావు, పీజీ ఇంచార్జ్ డైరెక్టర్, ఎం.బి.ఎ విభాగ%శీ% హెడ్ డాక్టర్. ఆర్. పార్ధసారథి, హెచ్.ఆర్.డి డైరెక్టర్ డాక్టర్ చినమిల్లి శ్రీనివాస్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.యాకోబు ఎంబీఏ విభాగం అధ్యాపక బృందం మాణిక్యరావుకు తమ అభినందనలను తెలిపారు.

## ఈనెల 18న ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం

నరసాపురం, జూన్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) : ఈ నెల 18వ తేదీ ఆదివారం తాడేపల్లిగూడెంలో ఆర్య వైశ్యుల ఐక్యత చాటి చెప్పే విధంగా నిర్వహించనున్నఆర్య వైశ్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆర్యవైశ్యులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కోన శ్రీనివాసరావు, కార్యదర్శి నుదురుపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు మరియు కోశాధికారి సమయమంతుల సర్వేశ్వరరావు లు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్యుల మండల, గ్రామ, పట్టణ, వార్డు, గృహ, వ్యాపార, వ్యక్తిగత సమస్యలను కోన శ్రీనివాసరావు నాయకత్వంలో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా, అభివృద్ధి, అనాభివృద్ధి కార్యక్రమముల కొరకు చర్చించడం జరుగుతుందని కావున నియోజకవర్గంలోని ప్రతి ఆర్య వైశ్యుడు ఈ ఆర్యవైశ్యల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఆర్యవైశ్యల ఐక్యతను ప్రభుత్వానికి, ఇతర రాజకీయ పార్టీలకు తెలియపరిచే విధంగా పాల్గొవాలని వారు కోరారు.

## క్రింది స్థాయి అధికారులు కేసులు పెట్టకుండా పై స్థాయి అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు



పల్నాడు జిల్లా . నరసరావుపేట. జూన్ 16 (ప్రజా పాలన ప్రతినిధి)జిల్లాలో దళిత గిరిజనుల వర్గాల కు అన్యాయం జరిగినప్పుడు కింద స్థాయి అధికారులు కేసులు కట్టకుండా పై స్థాయి అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ నెంబర్ కోటా సుబ్బు మాదిగ అన్నారు శుక్రవారం పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డిని గౌరవ ప్రదంగా కలిసిన డిస్ట్రిక్ట్ SC ST విజిలెన్స్ %డ% మోనటరింగ్ మెంబెర్స్ సుబ్బు మాదిగ. ఈ సందర్భంగా సుబ్బు మాదిగ మాట్లాడుతూ పల్నాడు జిల్లా లో జిల్లాలో దళిత గిరిజన వర్గాలకు అన్యాయం జరిగినప్పుడు క్రింది స్థాయి అధికారులు కేసులు కట్ట కుండా పై స్థాయి అధికారులుకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు అని సుబ్బు మాదిగ మాట్లాడారు 20 రోజులు క్రితం రొంపిచర్ల మండలం గోగులుపాడు గ్రామం లో జవ్వాజి వెంకటరమణమ్మ కు ఒక ఎకరా 18 సెంట్లు ఉండగా డొక్కా మస్తాన్ అనే యస్సి లకు సంబందించిన వ్యక్తి కౌలు కు తీసుకొని పొలం సాగుచేసుకుంటున్న క్రమం లో అదే గ్రామానికి చెందిన రంగయ్య, సుబ్బారావు, శ్రీనివాసరావు లు ఒకరోజు అర్ధరాత్రి డొక్కా మస్తాన్ సాగు చేస్తున్న పొలాన్ని ట్రాక్టర్ తో దున్నారు నేను పంట వేసిన పొలాన్ని పలానా వ్యక్తులు దున్నారు అని డొక్కా మస్తాన్ రొంపిచర్ల పోలీస్ లను ఆశ్రయించగా రొంపిచర్ల పోలీస్ వారు ఇప్పటికి కేసు కట్ట కపోవడం చాలా దారుణం అని అన్నారు. పల్నాడు జిల్లా లో SC ST కేసులు మీద స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాలనీ విజిలెన్స్ మోనట రింగ్ సభ్యులు సుబ్బు మాదిగ పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డిని కోరారు.

## సియం పర్యటనను నిరసిస్తు తెలుగు మహిళలు హెలిపాడ్‌కు నల్ల బెల్లూను వదలి నిరసన

గుడివాడ : గుడివాడ పర్యటనలో భాగంగా శుక్రవారం సీఎం జగన్మోహన్ రెడ్డికి నిరసన సెగను తెలుపుతు తెలుగు మహిళ నాయకులు అసిలేటి నిర్మల, సిరిపురపు తులసి రాణిలు మల్లాయిపాలేం పోలాలలో నుండి సీఎం హెలిపాడ్ దిగుతుండగా గో బ్యాక్ సైకో సీఎం అంటూ నల్ల బెలూన్లు వదిలిన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడతూ టిడ్కో లబ్ధిదారులు 1600 మందిని ఎందుకు తొలగించారో సీఎం జగన్మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. మౌలిక వసతులు లేకుండా టిడోక ఇళ్ళలో ఎలా నివాసం ఉంటారని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు, ప్రజాసంఘాల నేతల ఎక్కడికక్కడ అరెస్టులు చేసినప్పుటికి తెలుగు మహిళలు పోలీసుల వలయాన్ని చేదించుకొని టిడ్కో ప్రాంగణంలోని హెలిపాడ్ వద్ద మహిళల నిరసన తెలపాడం కోస మేరుపు. నల్ల బెలూనులను వదలిన అసిలెటి, సిరపురంలను పోలీసులు అరెస్టు చేశారు.

# జులై 7న మరో 4,200 మందికి ఇళ్లు మంజూరు చేస్తాం: మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ : శుక్రవారం గుడివాడలోని మల్లాయిపాలేం నిర్మించిన 8912 టిడ్కో గృహలబ్ధిదాలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) అధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహనరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ అధికారంలోకి వస్తే ఉచితంగా టిడ్కో ఇళ్ళు కట్టిస్తామన్న హామీని నెరవేర్చాం. ఐదు లక్షల 52 వేల ఇళ్ళు పూర్తయ్యాయి. రాష్ట్రంలో ఇప్పటికే 30 లక్షల మందికి పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చాం. 178 ఎకరాల్లో మరో 7,728 ఇళ్ల పట్టాలు అందిస్తున్నాం. ఒక్కో లబ్ధిదారునికి ఇచ్చిన స్థలం విలువ రూ.2 నుంచి రూ.10 లక్షలు. పూర్తయిన ప్రతీ ఇంటి కోసం అయిన ఖర్చు రూ. 10 నుంచి 12 లక్షలు. ఇక నుంచి 16 వేలకు పైగా కుటుంబాలు ఈ టిడ్కో ఇళ్లలోనే ఉండబోతున్నాయన్నారు. జగనన్న అక్కచెల్లెమ్మల చేతిలో రూ. 6 నుంచి 15 లక్షల దాకా ఆస్తి పెట్టాం. 8,859 ఇళ్లకు అదనంగా జులై 7వ తేదీన మరో 4,200 ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఆయన భిక్షగా భావిస్తున్నాను, ఆయన రుణం తీర్చుకోవడానికి ఆయన విగ్రహం పెట్టామన్నారు. ఈ రోజు రూ. 600 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం డబ్బు ఖర్చుపెట్టింది జగన్‌మోహన రెడ్డిన్నారు. అయన పాదయాత్రలో ఇక్కడ బసచేసిన సమయంలో ఈ పరిస్థితి వివరించాను, వెంటనే ఆయన వాగ్ధానం చేసి నిరుపేదలకు రూ. 1 మాత్రమే కట్టించుకుని 300 ఎస్ఎఫ్‌టీ ఇంటిని ఉచితంగా ఇస్తున్నారు, ఇవే కాదు ఇక్కడే పక్కా ఇల్లు కూడా కడుతున్నారు, చంద్రబాబు గుడివాడలో నాకు బంధువులు ఉన్నారు, మా సామాజికవర్గం ఉంది అని సొల్లు కబుర్లు చెబుతున్నారు, ఈ గుడివాడలో రెండు రైల్వే గేట్లు ఉన్నాయి, రోజుకు 90 రైళ్ళు వెళుతుంటాయి, చంద్రబాబు 14 ఏళ్ళ సీఎంగా ఉన్న సమయంలో 14 సంవత్సరాలు కేంద్రంలో చక్రాలు, బొంగరాలు తిప్పి గాడిదలు కాశాడన్నారు. గుడివాడకు ఫ్లై ఓవర్లు వేయలేదు, గాలికొదిలేశాడు, జగన్ దగ్గరకు వెళ్ళి ఈ సమస్య గురించి చెప్పగానే గడ్కరీని అడిగి శాంక్షన్ చేయించారు. మాజీ ముఖ్యమంత్రి రాజాశేఖరరెడ్డి గుడివాడ వచ్చినప్పుడు హెలిప్యాడ్ దగ్గరకు వెళ్ళాను, రిప్రజెంటేషన్ ఇద్దామంటే ఆయన బస్ ఎక్కమన్నారు. పిన్నమనేని వెంకటేశ్వరరావు అసయంలో మంత్రిగా ఉన్నారు. ఆయన్ను లేపి మరీ ఎమ్మెల్యేను కూర్చోబెట్టు అన్నారు. ఇక్కడ సమస్యలు చెప్పగానే షెడ్యూల్‌లో లేకపోయినా బస్ తిప్పమన్నారు. వెంటనే 106 ఎకరాల భూమిని కొని 20 కోట్లతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కట్టి పంప్‌హౌజ్ నిర్మించారు. గుడివాడ ప్రజలకు దాహార్తి తీర్చిన మహానుబావుడు, ఆ రోజంతా ఆయనతో తిరిగానని చంద్రబాబు హైదరాబాద్ పిలిచి ఇష్టమొచ్చినట్లు తిట్టాడన్నారు. గుడివాడ నియోజకవర్గానికి వైఎస్ఆర్, జగన్‌లు వందల ఎకరాలు కొని నీటి అవసరాలు తీర్చితే చంద్రబాబు ఒక ఎకరం కొన్నారంటే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా అని చాలెంజ్ చేశారు. చంద్రబాబు నీకు దమ్ముంటే గుడివాడ వచ్చి పోటీ చేయ్, గుడివాడలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రూ. 1500 కోట్లకు పైగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి, గుడివాడ అభివృద్ధికి ఇంకా కొంత డబ్బు అవసరం, జగనన్న వచ్చే ఐదేళ్ళు కూడా సీఎంగా ఉంటవు. రాష్ట్రానికి పర్మినెంట్ సీఎం మీరు, మిమ్మల్ని ఆ సీట్ నుంచి దించగల మగాడు ఇంకా పుట్టలేదని, గుడివాడ ఎమ్మెల్యేగా నేనే ఉంటా, వచ్చే ఐదేళ్ళలో మిగిలిన సాయం చేస్తే చాలన్నారు. పవన్ కల్యాణ్ మీకు ఒక చాలెంజ్ చేశాడు, ఆయన అసెంబ్లీలో అడుగుపెడతాను దమ్ముంటే ఆపు అంటున్నాడు, పార్టీ పెట్టింది అసెంబ్లీలో అడుగుపెట్టడానికా, ఆయన దేనికి పార్టీ పెట్టాడు సీఎం అవడానికి, కానీ శాసనసభకు వెళ్ళే పరిస్థితుల్లో కూడా లేడు, ఇద్దరు హీరోయిన్లు ఎంపీలు అయ్యారు, ఈయన మాత్రం శాసనసభలో అడుగుపెట్టడానికి పార్టీ అవసరమా, ఇండిపెండెంట్‌గా కూడా అడుగుపెట్టచ్చు, చంద్రబాబు ప్రతిపక్ష నాయకుడిగా, ఈయన





ఎమ్మెల్యేగా అవుతారేమో కానీ, జగన్‌ని సీఎం సీట్ నుంచి కదిపే శక్తి, సామర్థ్యం దేశంలోనే ఎవరికీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మీ, రాష్ట్ర పురపాలక పరిపాలన శాఖ కమిషనర్, డైరెక్టర్ పి.కోటేశ్వరరావు, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్, కృష్ణాజిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పీ పి.జాషువా, రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, టి.కల్పలత, పోతుల సునీత, గుడివాడ నియోజకవర్గ శాసన సభ్యులు కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని), మచిలీపట్నం నియోజకవర్గ శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని), పామర్రు నియోజకవర్గ శాసన సభ్యులు కైలే అనిల్ కుమార్, కైకలూరు నియోజకవర్గ శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు వల్లభనేని వంశీమోహన్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## వెంగయమ్మ తల్లి ఆలయానికి స్థల దానం అభినందనీయం



కిర్లంపూడి:కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం కిర్లంపూడి మాన్యాలు ఆయకట్టు రైతులను,రైతు కూలీలను నిత్యం కంటికి రెప్పలా కాపాడుతున్న శ్రీ వెంగయమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రెండు సెంట్లు పంట భూమి స్థలాన్ని అమ్మవారి ఆలయానికి దానం చేయడం ఎంతో అభినందనీయమే గాక,శుభ పరిణామమని,అనిల్ పార్కింగ్ టైల్స్ అధినేత, శ్రీ వనదుర్గా దేవి అమ్మవారి ఆలయ అభివృద్ధి ప్రదాత సేనాపతి కన్నబాబు, శ్రీ సత్య సాయి సేవా సమితి అధ్యక్షులు ఒబిలిశెట్టి బద్రి, పలువురు ఆయకట్టు రైతులు అన్నారు. కిర్లంపూడి మాన్యాలు పొలంలో ఎప్పటినుండో కొలువైయున్న రైతుల పాలిట కల్పవల్లి శ్రీ వెంగయమ్మ తల్లి ఆలయానికి కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామానికి చెందిన కీర్తిశేషులు గొడే లక్ష్మీనారాయణ,గొడే రాంబాబుల జ్ఞాపకార్థం వారి కుమారుడు గొడే చంద్రశేఖర్ గురువారం రైతుల సమక్షంలో కొలతలు వేయించి అమ్మ వారి ఆలయానికి అప్పజెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క అడుగు నేల వదలని ఈ రోజుల్లో అమ్మవారి ఆలయ నిర్మాణానికి అడగ్గానే ఎంతో విలువైన రెండు సెంట్లు పంట భూమిని ఉదారంగా ఇవ్వడం పట్ల చంద్రశేఖర్ ను పలువురు ఆయకట్టు రైతులు అభినందించడమే, కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా గొడే చంద్రశేఖర్ మాట్లాడుతూ మా తండ్రి గొడే లక్ష్మీనారాయణ, చిన్నాన్న రాంబాబు ల కోరిక మేరకు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, మా వెంగయమ్మ తల్లి ఆశీస్సులు మా కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని అమ్మ వారి ఆలయ నిర్మాణానికి స్థలాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఆలయ నిర్మాణంలో కూడా తమ వంతు సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆయకట్టు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేనాపతి కన్నబాబు మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి అడగ్గానే స్థలం ఇచ్చిన తన మిత్రడు చంద్రశేఖర్ కు కృతజ్ఞతలు తెలియజేయమే కాకుండా, ఆలయ అభివృద్ధికి ఎవరి దగ్గర విరాళాలు తీసుకోకుండా, ఆలయ అభివృద్ధి తానే చేస్తానని కన్నబాబు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యే సమక్షంలో వైకాపా గూటికి మాజీ తెదేపా మండల అధ్యక్షుడు దొడ్డ విజయ్

ప్రజా పాలన గోకవరం :త్వరలో జగ్గంపేట శాసనసభ్యుడు జ్యోతుల చంటిబాబు సమక్షంలో తాను వైయస్సార్ సిపి లోనికి చేరతానని మాజీ టిడిపి మండల అధ్యక్షుడు దొడ్డ విజయ్ అన్నారు. శుక్రవారం గోకవరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకత్వం తన పట్ల ప్రదర్శిస్తున్న వివక్ష మరియు విధివిధానాలకు నిరసనగా తాను తెలుగుదేశం పార్టీకి నెలరోజుల క్రితమే రాజీనామా చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం వైయస్సార్ పార్టీలోకి చేరే యోచనలో ఉన్నానని దొడ్డ విజయ్ అన్నారు. ఈ విషయమై జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబుతో సంప్రదింపులు జరుపుతున్నానని



అన్నారు. జూలై నెలలో గాని,ఆగస్టు నెలలో గాని, తాను ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు సమక్షంలో వైఎస్ఆర్సిపి లోకి చేరడం జరుగుతుందని అన్నారు. గోకవరం మండలంలోని తన స్వగ్రామమైన రంప ఎర్రంపాలెంలో భారీ ఎత్తున ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో సభ ఏర్పాటు చేసి తాను, తన వెంట ఉన్న కార్యకర్తలు అందరూ కలిసి వైయస్సార్సిపి సభ్యత్వం తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## కేంద్రం ఇచ్చిన నిధులతో ఇల్లు నిర్మిస్తే సొంత డబ్బలు కొట్టుకోవడం సిగ్గుచేటు - బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ





గుడివాడ : ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి టిడ్కో ఇల్లు పంపిణికి గుడివాడకు వస్తున్నప్పుటికి కనీస క్రుతగ్నతలు లేని ఈ ప్రభుత్వ పెద్దలు ఎక్కడ కూడా ప్రధాని నరేంద్రమోడీ పోటోలు కూడా పెట్టకపోవడం సిగ్గుచేటని బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజబాబు అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి పర్యాటన సందర్భంగా పోలీసులు రాజబాబును హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ టిడ్కో ఇల్లు కేంద్ర ప్రభుత్వాం అందజేసిందని ప్రజలకు తెలసున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులతో బిజెపిని ఆపలేరన్నారు. ప్రజలను మోసం మాటాలతో నమిస్తునన& ఈ ప్రభుత్వాన్ని సాగనంపుదన్నారు. తర్వలో రాబోయే ప్రభుత్వంచే టిడ్కో గృహల వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారివాజ్‌యి విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా అధ్యక్షుడు రాజబాబు అరెస్టును బిజెపి నాయకులు సూరే లక్ష్మీనారాయణగాంధీ, యర్రపోతు అర్జున్, వలపర్ల వెంకటేశ్వరరావు అంగడాల సతీష్, శలంకాయల లీలాకుమారి, శీలం శంకర్రావులు ఖండించారు.

## రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భూమి పూజ శ్రీకారం

పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): రొంపిచర్ల మండలంలోని సంతగుడిపాడు గ్రామంలో పల్లకి అంజనా రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నుంచి 15 కుటుంబాలు వైసీపీలోకి సాదర



స్వాగతం పలికారు. అదేవిధంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ కొరకు 25 లక్షల రూపాయలతో ఈ రోజు ఎస్సీ కాలనీ వాసులు చిరుకాల కోరికను నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఈ రోజు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి భూమి పూజ చేశారు, అనంతరం ఓణీల బహుకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారికు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజనా రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , వృద్ధుల సుబ్బారెడ్డి, పిల్లి ఓబుల్ రెడ్డి , రవీంద్ర , తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు... అడుగులు..!

విజయవాడ, జూన్ 16, :తెలంగాణతో పాటు ముందస్తు ఎన్నికలు ఏపీకి కూడా జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ రాజకీయ పార్టీలు గట్టిగా నమ్ముతున్నాయి. దానికి తగ్గట్లుగానే సన్నాహాలు చేసుకుంటున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికలకు అక్టోబర్‌లో షెడ్యూల్ .. డిసెంబర్ మొదటి వారంలో పోలింగ్ ఉండే అవకాశం ఉంది. ఏపీ కూడా కలిస్తే ఆరో రాష్ట్రం అవుతుంది. లేకపోతే పార్లమెంట్ ఎన్నికలతో పాటు మార్చిల మార్చిలో ఎన్నికలు జరుగుతాయి. సీఎం జగన్ పార్లమెంట్ తో పాటు ఎన్నికలు జరగితే తన పథకాల అజెండాగా ఓట్లు అడగలేమని.. అప్పుటు టాపిక్ మారిపోతుందన్న ఉద్దేశంలో ఉన్నారని చెబుతున్నారు. అందుకే అసెంబ్లీకి ప్రత్యేకంగా ఎన్నికలు జరగాలని.. అందు కోసం ఐదారు నెలల ముందు అయినా పర్వాలేదనుకుంటున్నారని చెబుతున్నారు. సీఎం జగన్ తాను మంచి చేస్తేనే ఓట్లు వేయమని ప్రజల్ని అడుగుతున్నారు. ఐదేళ్లలో ప్రతీ ఇంటికి లబ్ది చేకూర్చానని చెబుతున్నారు. కొత్తగా ప్రకటించే పథకాలు ఏవీ ఉండవని.. మేనిఫెస్టోలో ఏమైనా కొత్తగా చెబుతారేమో తెలియదు కానీ..ఎన్నికలకు ముందు ఎలాంటి జనాకర్షక పథకాలు ఉండవని ఇప్పటికే ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. కానీ ప్రస్తుతం అమలవుతున్న పథకాలు తమకు అందడం లేదని ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తగ్గించడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించారు. జగనన్న సురక్షా ద్వారా కొత్తగా పథకాల లబ్దిదారులను ఎంపిక చేయనున్నారు. రాలేదనుకున్న వారికి ఇస్తారు. ఇలా అసంతృప్తిని పూర్తిగా తగ్గించుకునే ప్రణాళికలన్నీ.. సెప్టెంబర్ లోపు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నారు. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలు పెద్దగా లేవు. ఆర్థిక లోటు భర్తీ కింద రూ. పది వేల కోట్లకుపైగానే కేంద్రం ఇచ్చింది. రూ. 30వేల కోట్లకుపైగా రుణ పరిమితి లభించింది. ఇప్పటి వరకూ రూ. ఇరవై వేల కోట్ల వరకూ రుణాలు తీసుకున్నారు. ఈ రుణాలతో కీలకమైన రైతు భ రోసా పథకానికి బటన్ నొక్కారు. నెలాఖరులో అమ్మఒడికి కూడా బటన్ నొక్కుతారు. ఆ తర్వాత పథకాలకు వేల కోట్లు అవసరం లేదు. అందుకే.. వీలైనంత వరకూ పార్టీ క్యాడర్ పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించేసి.. ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో ఉన్నారు. ఇప్పుడు తీసుకుంటున్న విధంగానే తీసుకుంటే అప్పుల పరిమితి ముగి?పోతే ఆ తర్వాత నిధుల కోసం వెదుక్కోవాల్సి వస్తుంది. వచ్చే మార్చి నాటికి అవి చాలా ఎక్కువ అవుతాయి. ఆ సమయంలో ఎన్నికలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందనేది వైఎస్ఆర్సీపీ వ్యూహకర్తల అంచనాగా చెబుతున్నారు. ఇప్పటికే ఉద్యోగులకు వారికి ఇవ్వాల్సిన హామీలను ఇచ్చి చల్ల బరిచారు. వారు సంతృప్తి చెందారా లేదా అన్న సంగతి పక్కన పెడితే... ఉద్యోగ సంఘాల నేతలు మాత్రం జగన్ ను పొగిడారు. వారికి ఇచ్చిన హామీల ను అరవై రోజుల్లో అమలు చేస్తామన్నారు. అంటే.. ముందస్తు కోసం అసెంబ్లీని రద్దు చేసే సమయం అని కొంత మంది విశ్లేషిస్తున్నారు. తమపై ఏ వర్గానికి ఇక అసంతృప్తి ఉందో చూసి.. ఆయా వర్గాలను సంతృప్తి పరిచే ప్రయత్నాలు ఇప్పటికే చేస్తున్నారని అంటున్నారు. ఈ లెక్క ప్రకారం చూసినా సీఎం జగన్ ముందస్తు కోసమేనని భావిస్తున్నారు. .

# పార్స్ సమావేశం విజయవంతం చేయండి..

బాపట్ల జిల్లా..ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి బాపట్ల వారి ఆధ్వర్యంలో, ఏడు రకాల కులం నాయకులతో, తేదీ 18 /6/ 2023 న సమావేశం ఏర్పాటు చేయుటకు నిర్ణయించడమైనది, దాన్లో భాగంగా కార్యక్రమానికి సంబంధించిన కరపత్రమును స్థానిక స్నేహ కార్యాలయం నందు ఆవిష్కరించడం జరిగినది. ఆదివారం జరిగే సదరు సమావేశము,



బాపట్లలోని పద్మశాలీయ సేవా సంఘం యాదవపాలెం నందు జరుగునని, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నాయకులు ఉప్పాల మురళి గౌడ్ పత్రికా ప్రకటనలో తెలిపినారు . పై కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ మరియు స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ కటికల సౌభాగ్య రావు గారు ,స్టేట్ కోఆర్డినేటర్స్, నమ్మి అప్పారావు , కటికల రవికుమార్ , బాపట్ల అసెంబ్లీ పరిధిలోని బడుగు బలహీన వర్గాల నాయకులు పాల్గొని, బీసీ సీఎం కాన్సెప్ట్ ముందుకు వస్తున్న, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి లో భాగస్వాములై, యువనాయకులు ప్రజా సేవకులు ఉప్పాల మురళి గౌడ్ నాయకత్వాన్ని, బలపరచాలని పార్స్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కాగిత వరప్రసాద్ కోరినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు షేక్ తాజుద్దీన్, సురగాని రాజశేఖర్, గంట నాగమల్లేశ్వరరావు, మార్పు ఆనంద్ కుమార్, దాస్ నాగేశ్వరరావు, శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మారిన జనసేనాని స్వరం

కాకినాడ, జూన్ 16, :పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ఆసక్తికరంగానే ప్రారంభమైంది. ఇంతకు ముందెన్నడూ లేని విధంగా పవన్ ప్రసంగంలో ఆశావహ దృక్పథం కనిపింది. గతంలో రణస్థలం, మచిలీపట్నం సభల్లో వైకాపాను ఓడించడమే తన లక్ష్యమని ప్రకటించారు. దీనికోసం ఎవరితోనైనా పొత్తు పెట్టుకుంటామని చెప్పారు. తనకు ఒంటరిగా పోటీ చేసే సత్తా లేదని చాలాసార్లు ప్రకటించారు. బుధవారం కత్తిపూడిలో జరిగిన బహిరంగ సభలో పొత్తుల గురించి జనసేనాని నామమాత్రంగా కూడా ప్రస్తావించలేదు. పైపెచ్చు ఇన్నాళ్లూ భాగస్వామిగా చెప్పుకున్న బీజేపీపై విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి ఇటీవల విడుదల చేసిన నిధుల వెనుక వైకాపా, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం ఉందేమోననే సందేహాన్ని పవన్ వ్యక్తం చేశారు. అన్నీ కలిసొస్తే తాను ముఖ్యమంత్రి కావచ్చని అభిమానుల కేరింతల మధ్య ప్రకటించారు. పనిలో పనిగా షణ్ముఖ వ్యూహం అంటూ తన



మ్యానిఫెస్టోని కూడా ప్రకటించారు. మహానాడు సందర్భంగా తెలుగుదేశం అధినేత చంద్రబాబు పలు హామీలు గుప్పించారు. కత్తిపూడి సభలో జనసేనాని కూడా ఎన్నికల మ్యానిఫెస్టోని ప్రస్తావించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కూటమి అధికారంలోకి వస్తే రెండు పార్టీల మ్యానిఫెస్టోలు అమలు చేయాలి. జగన్ ప్రతీసారి చంద్రబాబు విశ్వసనీయతను ప్రశ్నిస్తుంటారు. హామీల అమలులో ఏ మాత్రం తడబడినా జగన్‌కు అతిపెద్ద అస్త్రం అందించినట్లవుతుంది. ప్రత్యర్థి బలహీనతతో ఆడుకోవడం, దానిని ప్రజల మెదళ్లలోకి ఎక్కించడం జగన్ పెద్ద బలం. వైసీపీ ఎంపీ 'నేను విడిగా వస్తానో, కలిసి వస్తానో ఇంకా డిసైడ్ చేయలే. తర్వాత చెప్తా' అని కత్తిపూడి సభలో పవన్ పేర్కొన్నారు. 'అసెంబ్లీలో అడుగుపెట్టి తీరుతా' అన్నారు. అంటే ఆయన లక్ష్యం అసెంబ్లీలో అడుగుపెట్టడమా? స్వయంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమా? విడిగా పోటీ చేసి ఓ నలభై, యాభై సీట్లు తెచ్చుకుని, తానే స్వయంగా ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నారా? లేదా కింగ్ మేకర్‌గా అవతరించాలనుకుంటున్నారా? లేదంటే ప్రత్యర్థులు ఆరోపిస్తున్నట్లు ఇది చంద్రబాబు స్క్రిప్ట్‌లో భాగమా? లోకేష్ పాదయాత్ర రాయలసీమను దాటేవరకూ పవన్ వారాహిని బయటకు తీయలేదని ఆరోపిస్తున్నారు ఇదంతా తెదేపా వ్యూహమని వైకాపా నేతలు ఆరోపిస్తున్నారు.. ప్రాంతాల వారీగా, కులాల వారీగా ఓట్లను సమీకృతం చేయడమే తెలుగుదేశం లక్ష్యమని తేల్చి చెబుతున్నారు.. కేఏ పాల్ ఈ ఆరోపణలకు తగ్గట్లుగానే పవన్ కత్తిపూడి సభలో కాపుల గురించి ప్రస్తావించారు. 'కాపులను బీసీల్లో చేర్చలేమని చెప్పిన ముఖ్యమంత్రి మనకు అవసరమా' అంటూ ప్రశ్నించారు. అన్ని పదవులూ ఒకే సామాజిక వర్గానికి కట్టబెడుతున్నారని పరోక్షంగా రెడ్లను విమర్శించారు. లోకేష్ రాయలసీమలో రెడ్లను ప్రసన్నం చేసుకోడానికి తంటాలు పడుతుంటే, పవన్ ఆ సామాజిక వర్గానికి వ్యతిరేకంగా మాట్లాడటం విశేషం. మొత్తమ్మీద పవన్ వారాహి యాత్ర ఎన్నో ప్రశ్నలను సంధిస్తోంది, ఎన్నో చిక్కుముడులు వేస్తోంది. వీటన్నింటికీ సమాధానం ఎన్నికలే చెబుతాయి.

# ధర్మానలోనూ... నిరాశేనా..?



శ్రీకాకుళం, జూన్ 16,:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిలో వైనాట్ 175 ధీమా పూర్తిగా అడుగంటిపోయింది. అయినా బింకంగా ఈ తొమ్మిది నెలలూ కష్టపడి పని చేద్దాం.. విజయం మనదే అని పార్టీ నేతలకు, క్యాడర్ కు చెప్పుకుంటూ వస్తున్నారు.ఇంకా స్పష్టంగా చెప్పాలంటే పని చేయండంటూ వారిని బతిమలాడుకుంటున్నారు. అయితే ఆయన కేబినెట్ లో మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలూ, నాయకుల మాటలు మాత్రం పార్టీ పరాజయం ఇప్పటికే ఖరారైపోయిందన్నట్లు మాట్లాడుతున్నారు. తాజాగా రాష్ట్ర స్టాంప్లు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి ధర్మన ప్రసాదరావు శ్రీకాకుళంలో చేసిన వ్యాఖ్యలు పార్టీ పరువును నిలువుగా గంగలో ముంచేశాయి. ఇంతకీ ఆయనేమన్నారంటే గత నాలుగేళ్లుగా వైసీపీ కార్యకర్తలు ఆర్థికంగా బాగా చితికిపోయారు.జగన్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి పార్టీ కార్యక్రమాల కోసం.. స్థానిక నేతలు, కార్యకర్తలు సొంత సొమ్ము ఖర్చు చేస్తూ వచ్చారు. ప్రభుత్వం కానీ, పార్టీ కానీ వారిని కనీసం పట్టించుకోలేదని ధర్మాన ప్రసాదరావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడి నుంచో వస్తున్న నగదుతో స్థానికంగా సమావేశాలు పెట్టడం లేదని.. కార్యకర్తల చేతి చమురు వదుల్చుకుని కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. మరోవైపు గత మార్చిలో శ్రీకాకుళంలో వైఎస్ఆర్ ఆసరా పథకం కింద నిధుల పంపిణీ కార్యక్రమంలో ఇదే ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ.. మగాళ్లు పోరంబోకులని.. తినేసి వెళ్లిపోతారని, ఇంటిని నడిపేది ఇల్లాలేనని.. అందుకే ఆమె పేరుతో ప్రభుత్వం పథకాలు అందిస్తోందని చెప్పారు. ఇటీవల కాలంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు ఏం మాట్లాడినా వార్తల్లో నిలుస్తున్నారు. ఎందుకంటే ఆయన మాటలు పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టేలా ఉంటున్నాయి. అయితే ధర్మాన లాంటి సీనియర్ రాజకీయ నాయకుడు ఏదో యథాలాపంగా, నోరు జారీ పార్టీకి నష్టం చేసేలా మాట్లడడమేమిటన్న ఆశ్చర్యం పార్టీ వర్గాల్లో వ్యక్తమౌతోంది.అదే సమయంలో వారిలో తనలో పార్టీ పట్ల, పార్టీ అధినేత పట్ల పేరుకున్న అసంతృప్తిని ఈ విధంగా వెళ్లగక్కుతున్నారా అన్న అనుమానాలూ వ్యక్తమౌతున్నాయి. అదీ కాక తన రాజకీయ వారసుడిగా తనయుడు మనోహర నాయుడికి పార్టీ టికెట్ కోసం ధర్మాన చేసిన విజ్ఞప్తిని సీఎం, పార్టీ అధినేత జగన్ నిరాకరించడం వల్లే ధర్మాన ప్రసాదరావు పార్టీకి చేటు కలిగేలా వ్యాఖ్యలు చేస్తున్నారన్న సందేహమూ వైసీపీ శ్రేణుల్లో వ్యక్తమౌతోంది

# కిడ్నాప్ కథ వెనుక...

విశాఖపట్టణం, జూన్ 16, :విశాఖలో వైసీపీ ఎంపీ భార్యాపిల్లల కిడ్నాప్ కలకలం రేపింది. ప్రముఖ ఆడిటర్, మాజీ స్మార్ట్ సిటి చైర్మన్ జీవీతో పాటు ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుమారుడు చందు, భార్య జ్యోతి కిడ్నాప్ అయ్యారు. ఈ విషయం క్షణాల్లో మీడియాలో వైరల్ అయ్యింది. రంగంలోకి దిగిన పోలీసులు క్షణాల్లో ఎంపీ భార్య, కుమారుడు, ఆడిటర్ ఆచూకీని కనుగొన్నారు. కిడ్నాపైన ముగ్గురూ క్షేమంగా ఉన్నారని ఎంపీ తెలిపారు. విశాఖ-ఏలూరు రోడ్డులో ఎంపీ భార్య, కుమారుడి ఆచూకీని పోలీసులు కనుగొన్నారు.కిడ్నాపర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కిడ్నాప్‌నకు ముగ్గురు వ్యక్తులు పాల్పడినట్టు పోలీసులు చెబుతున్నారు. ఈ ముగ్గురిలో రౌడీషీటర్ హేమంత్ కీలకంగా వ్యవహరించినట్టు తెలిపారు. హేమంత్‌పై గతంలో పలు కిడ్నాప్ కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్ వీజారెడ్డిని హత్య చేసిన కేసులో హేమంత్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. కిడ్నాప్ అనంతరం రూ.50 కోట్లు డిమాండ్ చేసినట్టు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న ఎంవీవీ విషయం తెలియగానే హుటాహుటిన వైజాగ్‌కు బయలుదేరారు.ఇంట్రెస్టింగ్ విషయం ఏమిటంటే కిడ్నాపర్లలో ఒకరైన హేమంత్ కు నేర చిట్టా ఉంది. రియల్టర్ ను కిడ్నాప్ చేసిన కేసులో ఈ సంవత్సరం ఫిబ్రవరిలో హేమంత్ అరెస్ట్ చేశారు. వైసీపీ ఎంపీ, భార్య కిడ్నాప్ కేసులో కూడా మూలాలు రియల్ ఎస్టేట్ తగాదాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుమారుడి వివాహం ఇటీవలే జరిగింది తనకంటూ ప్రైవసీ కావాలనే ఉద్దేశంతో ఓ పెద్ద ఇల్లు నిర్మాణం చేపట్టి కుమారుడికి గిఫ్టుగా ఇచ్చాడు ఎంపీ. అనతి కాలంలోనే వ్యాపారంలో అగ్రస్థానంలో నిలిచిన ఆ పార్లమెంటు సభ్యుడు కుమారుడ్ని కిడ్నాప్ చేస్తే ఇంకేముంది మనం అడిగిందంతా ఇస్తారు ఇక మన సినిమా మారిపోతుందనుకున్నాడు కిడ్నాపర్ హేమంత్. కానీ చివరికి డామిట్ కథ అడ్డం తిరిగింది అనుకోవాల్సి వచ్చింది. ఎంపీ కుమారుడు .. విడిగా ఉంటున్నారని తెలుసుకున్న హేమంత్.. ఆలస్యం చేయకుండా గత కొద్ది రోజులుగా ఎంపీ కుమారుడు నివసిస్తున్న ప్రాంతంలో రెక్కీ నిర్వహించాడు. ఆ ఇంట్లో ఒక్కడే ఉంటున్నాడన్న విషయాన్ని తెలుసుకున్న కిడ్నాపర్ ముందుగా ఎంపీ కొడుకు కిడ్నాప్ చేసేందుకు సిద్ధం అయిపోయాడు ఈ కిడ్నాప్ లో పోలీసుల ఊహకందని విధంగా ఎవరినైతే కిడ్నాప్ చేశారా వారింట్లో పై 48 గంటలు కిడ్నాపర్ వాళ్లతో పాటు ఉన్నాడు. నిత్యం పర్యాటకులు అదే రోడ్లో తిరిగే అందమైన సముద్రానికి అతి దగ్గరలో ఎంపీ కుమారుడు శరత్ ఇల్లు ఉంది. ఇంట్లో శరత్ ఒక్కడే ఉన్నాడని గ్రహించిన కిడ్నా పర్లు మంగళవారం ఉదయమే ఆ ఇంట్లోకి ప్రవేశించారు. శరత్ ని తన ఆధీనంలోకి తీసుకున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా ఫోన్లలో ఇతరులకు అందుబాటులో ఉండేలా చూశారు. ఒక్కడినే కిడ్నాప్ చేస్తే మనము డిమాండ్ చేసిన డబ్బు ఎంపీ ఇవ్వడేమో అనే అనుమానం తో ఎంపీ భార్య జ్యోతిని కూడా కిడ్నాప్ చేసేందుకు మరో ఎత్తుగడ వేశాడు. ఎంతో చాకచక్యంగా కొడుకుతోనే తల్లిని అదే ఇంట్లోకి పిలిపించుకున్నాడు. తల్లి జ్యోతి ఇంట్లోకి ప్రవేశించిన తర్వాత ఆమెను కూడా నిర్బంధించారు.

ఆమెకి వస్తున్న ఫోన్లు కూడా మాట్లాడించే అవకాశాన్ని కల్పించారు ఎ వరికీ అనుమానం రాకుండా గత రెండు రోజులుగా ఎప్పుడు మాదిరిగానే ఎంపీ ఎంవీవి సత్యనారాయణ కొడుకు శరత్, భార్య జ్యోతి తో ఫోన్లు మాట్లాడుతూనే ఉన్నారు . అయితే బుధవారం జీవికి ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో ఎంపీ సత్యనారాయణకు అనుమానం వచ్చింది. కనీసం తర్వాత అయినా రిప్లై ఇస్తారు కదా ఇవ్వలేదు ఏంటి అని ఆలోచనలో పడ్డ ఎంవివి సత్యనారాయణ అదే తడవుగా పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఎంపీ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు జీవి ఫోన్ ట్రాక్ చేశారు అప్పటికే భీమిలి మండలంలో ఉన్నట్లు కనుక్కున్నారు. ఇక సిపి త్రివిక్రవర్మ ఆదేశాలతో ముగ్గురు డిసిపిలు 15 టీములుగా విశాఖలో జల్లెడ పట్టారు. వారు పయనిస్తున్న కారును వెంబడించి ఛేజ్ చేసి పట్టుకున్నారు. ఎంవివి భార్య కొడుకును జీవిని సురక్షితంగా విశాఖ తీసు కొచ్చారు . వీరితో పాటు నిందితులను కూడా విశాఖ కమిషనరేట్ కు తరలించారు . కిడ్నాపర్లు ఎంవివి సత్యనారాయణ కుమారుడు శరత్ కు ఆడిటర్ గన్నమనేని వెంకటేశ్వరరావు పై చేయి చేసుకున్నట్లు తెలుస్తోంది.అధికార పార్టీ ఎంపీ కుటుంబానికే రక్షణ లేకుంటే సామాన్యులకు రక్షణ ఎక్కడ అని పలువురు చర్చించుకుంటున్నారు.

# నెల్లూరు కార్పొరేషన్ కహానీలు

నెల్లూరు, జూన్ 15, :నెల్లూరు నగర పాలక సంస్థ అక్రమాలకు అడ్డాగా మారింది. కమిషనర్ వికాస్ మర్మత్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రెవెన్యూ విభాగంలో ఆ ముఖ్య అధికారికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. కమిషనర్ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుండటంతో ఆ అధికారి దానిని అలుసుగా తీసుకుని తన ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ వస్తున్నారు. ఇప్పుడు అది పరాకాష్టకు చేరింది. ఎంతవరకు వెళ్లిందంటే కమిషనర్ పరోక్షంలో అంతర్గత బదిలీల వరకు వెళ్లింది. సాధారణంగా కార్పొరేషన్‌లో అంతర్గత బదిలీలు చేయాలంటే తొలుత కమిషనర్‌తో చర్చించాలి. అనంతరం ఫైల్ సిద్ధం చేసి ఆయనకు పంపాలి. అయితే ఆ అధికారి ఎక్కువ చనువు తీసుకుని ఇటీవల వివిధ విభాగాల సూపరింటెండెంట్లను బదిలీ చేయాలని ఫైల్ సిద్ధం చేశారు. ఇక ఎన్నికల సీజన్ వస్తుందని భావించిన ఆ సూపరింటెండెంట్లు రాజకీయ ఒత్తిళ్లు ఎక్కువగా ఉంటాయని భావించి ఆ ముఖ్య అధికారిని ఆశ్రయించి తమ గోడు వెళ్లబోసుకోవడంతో ఆయన హడావిడిగా అందుకు సంబంధించిన ఫైల్ సిద్ధం చేయించినట్లు తెలిసింది.ఈ విషయం అకౌంట్స్ విభాగంలో సూపరింటెండెంట్‌కు తెలిసి కమిషనర్ వద్దకు వెళ్లి తన గోడు వెళ్లబోసుకుని వచ్చినట్లు సమాచారం. ఆమె చెప్పిన సమాచారం విని కమిషనర్ ఒక్కసారిగా విస్తుపోయినట్లు సమాచారం. తనకు తెలియకుండానే కార్యాలయంలో ఇంత జరుగుతోందా అని ఆయన విస్తుపోయారట. అకౌంట్స్ విభాగం అధికారిణి చెప్పినట్లుగానే అంతర్గత బదిలీల ఫైల్ కమిషనర్ వద్దకు చేరింది. ఆ ఫైల్ చూడటంతోనే కమిషనర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆ ఫైల్ సిద్ధం చేసిన రెవెన్యూ విభాగం ముఖ్యఅధికారిని పిలిచి క్లాస్ పీకినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఆ అధికారి వ్యవహార శైలిపై అనేక విమర్శలున్నాయి. తన ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకోవడం, ఉద్యోగులను వేధించడం వంటి చర్యలకు పాల్పడుతుంటారనే విమర్శలున్నాయి.ఇటీవల కార్పొరేషన్ ట్రెజరీలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి ఏదో ఒక విషయంలో ఒక సలహా ఇచ్చాడని ఆ అధికారికి ఇగో దెబ్బతిన్నది. దాంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ నాకే సలహాలు ఇస్తావా అంటూ ఆ ఉద్యోగిని అక్కడి నుంచి బదిలీ చేయాలని హుకుం జారీ చేసినట్లు సమాచారం. ఆయన వ్యవహార శైలిపై లోతుగా విచారణ నిర్వహిస్తే మరిన్ని విశేషాలు, చేస్తున్న అక్రమాలు వెలుగుచూసే అవకాశం ఉంది. కమిషనర్ ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## ఆత్రేయపురం పూత రేకులకు అంతర్జాతయ భౌగోళిక గుర్తింపు

విశాఖపట్టణం, జూన్ 15, :ఆత్రేయపురం పూత రేకులకు అంతర్జాతయ భౌగోళిక గుర్తింపు లభించింది. ఆత్రేయపురంలో తయారయ్యే పూతరేకులను జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ రిజిస్ట్రీలో నమోదు చేశారు.ఆత్రేయపురం పూతరేకులకు భౌగోళిక గుర్తింపు లభించింది. నోరూరించే వంటకానికి ఆత్రేయపురం గ్రామం ఎప్పటి నుంచో ప్రసిద్ధి చెందింది. కేంద్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ రిజిస్ట్రీలో ఆత్రేయపురం పూతరేకులు నమోదయ్యాయి.భౌగోళిక గుర్తింపు కోసం డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురానికి చెందిన సర్ ఆర్థర్ కాటన్ పూతరేకుల సహకార సంఘం దరఖాస్తు చేసింది. దీనికి స్పందించిన కేంద్ర విభాగం ఫిబ్రవరి 13న విడుదల చేసిన జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ (జీఐ) జర్నల్‌లో ఆత్రేయపురం పూతరేకుల గుర్తింపుపై ప్రకటన ఇచ్చింది.అభ్యంతరాల స్వీకరణకు ఇచ్చిన గడువు ఈనెల 13వ తేదీ అర్ధరాత్రితో ముగిసింది. ఇప్పటి వరకు ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో భౌగోళిక గుర్తింపు వచ్చినట్లయిందని సర్ ఆర్థర్ కాటన్ పూతరేకుల సహకార సంఘం వివరించింది. ఆత్రేయపురం పూతరేకులకు అంతర్జాతీయంగా గుర్తింపు లభించినట్లయింది.రుచికరమైన తీపి వంటకం ఈ ప్రాంతం నుంచి ఇతరదేశాలకు కూడా ఎగుమతి అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో నోరూరించి వంటకానికి పెద్ద సంఖ్యలోనే అభిమానులు ఉన్నారు. పెళ్లిళ్లు, శుభకార్యాల్లో విరివిగా వినియోగించే ఆత్రేయపురం పూతరేకులకు జాతీయ స్థాయిలో జిఐ గుర్తింపు రావడం గర్వించాల్సిన విషయమేనని తయారీదారులు చెబుతున్నారు.

# అక్రమ రవాణా బాధిత మహిళలకు రేషన్ కార్డులు ఇవ్వండి: " విముక్తి " వినతి




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో అక్రమ రవాణా బాధిత మహిళలు సెక్స్ వర్కర్లకు రేషన్ కార్డులు జారీ చేయాలని అలాగే రేషన్ కార్డులలో ఉన్న తప్పులను సరిదిద్ది కొత్త రేషన్ కార్డులు వెంటనే అందించేలా రెవెన్యూ మరియు సచివాలయ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ అక్రమ రవాణా బాధిత మహిళలు మరియు వ్యాపార లైంగిక దోపిడీకి గురైన బాధిత మహిళల రాష్ట్ర ఫోరం విముక్తి రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి పుష్ప, సంయుక్త కార్యదర్శి శ్రీమతి మౌనిక తదితర సభ్యులు రాష్ట్ర ప్రభుత్వమును డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందించారు. గురువారం "విముక్తి" రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కమిషనర్ శ్రీ హెచ్.అరుణ్ కుమార్ ను వారి కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ లెక్కల ప్రకారం ప్రస్తుతం 1.30లక్షల మంది సెక్స్ వర్కర్లు ఉన్నట్లు వారి నివేదికలు చెబుతు న్నాయి, కానీ అందుకు నూరు శాతం అదనంగా రాష్ట్రంలో మహిళలు వ్యభిచార ఊబిలో మగ్గుతున్నారని, వీరిలో వాస్తవంగా 40% మందికి ఎటువంటి గుర్తింపు కార్డులు లేవని పేర్కొంటూ, చివరకు ప్రభుత్వ లేదా ప్రైవేట్ పాఠశాలలో తమ పిల్లలను చేర్చాలి అని వెళ్తే రేషన్ కార్డులో పిల్లల పేర్లు లేవని లేదా రేషన్ కార్డు ఏదో జిల్లాలో ఉందని ఇక్కడ చెల్లదని అంటూ వేధిస్తున్నారు. ఫలితంగా సెక్స్ వర్కర్ల పిల్లలు పాఠశాలలకు దూరంగా బాల కార్మికులుగా జీవితాలు వెళ్ళ ధీస్తున్నారు. అదే బాలికల పరిస్థితి అయితే అమ్మలను రోల్ మోడల్ గా తీసుకుని తిరిగి బలవంతంగా ఈ వేశ్య వృత్తిలోకి నెట్టబడుతూ ఉన్నారని విముక్తి సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ కార్డు కావాలి అన్న రేషన్ కార్డ్ అడుగుతున్నారని పేర్కొంటూ, భర్తల వేధింపులు, వరకట్నం వేధింపులు భరించలేక తమ ఇళ్ల నుంచి పారిపోయి వేరే జిల్లాలు పడుపు వృత్తిలో జీవనం వెళ్ళధీస్తున్న సెక్స్ వర్కర్లకు రేషన్ కార్డు ఒక సమస్యగా మారిందని వెంటనే తమకు రేషన్ కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వమును కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2003లో విడుదల చేసిన జీవో నెం.1లో సెక్స్ వర్కర్లకు అందరికీ ఎటువంటి ఆధారాలు లేకపోయినా రేషన్ కార్డులు గుర్తింపు కార్డులు ఇస్తాము అని ప్రభుత్వం తెలిపింది, అలాగే 2020 సెప్టెంబర్ లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలలో సెక్స్ వర్కర్లకు గుర్తింపు కార్డులు అడగకుండానే రేషన్ కార్డులు జారీ చేయాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇచ్చింది. అక్టోబర్ 2020లో జాతీయ మానవ హక్కుల కమిషన్ సెక్స్ వర్కర్లను ఇన్ ఫార్మల్ వర్కర్లుగా గుర్తిస్తూ ఎటువంటి గుర్తింపు కార్డులు అడగకుండానే రేషన్ కార్డులు అందజేస్తూ అన్ని సంక్షేమ పథకాలు అందించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికి అయినా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సెక్స్ వర్కర్లు గుర్తించి రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు అందించాలని అలాగే రేషన్ కార్డులో తప్పులను సరిదిద్దు ఇవ్వాలని వారికి సరిదిద్దెల ఆదేశాలు రాష్ట్రంలో అన్ని సచివాలయాలకు రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ తమ వినతి పత్రం అందజేశారు



**15.06.2023 వా తారీకున వై.అనీల్ అను ప్యాసింజర్ తన సెల్ ఫోన్ ను బస్సులో మర్చిపోయాడు ఫోన్ ద్వారా తెలియపరచి అతను రాగా బ్రాంచ్ వద్ద తనకు తన సెల్ ఫోన్ అప్పగించిన ఎస్ కొండయ్య హెడ్ కానిస్టేబుల్ కనిగిరి డిపో**

## తిరుపతి అభివృద్ధికి కార్పొరేషన్ కృషి: కమిషనర్ హరిత ఐఏఎస్



తిరుపతి ప్రజాపాలన ప్రతినిధి: :తిరుపతి అభివృద్ధికి మునిసిపల్ కార్పొరేషన్ నిరంతరం కృషి చేస్తునే వుంటుందని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అన్నారు. ఏ ఊరైనా అభివృద్ధి చెందాలంటె రహదారులు చక్కగా వుండాలని తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. చెన్నారెడ్డి కాలనీ, దాసరిమఠం ప్రాంతాల్లో కనెక్టవిటి రహదారుల నిర్మాణాల కోసం గురువారం సాయంత్రం కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నారెడ్డి కాలనీ శ్మశానం నుండి హరేరామ హరేకృష్ణ ఇస్కాన్ టెంపుల్ రోడ్డును కలుపుతూ స్లిప్ వే రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా దాశరిమఠం ప్రాంతం నుండి డి.ఆర్.మహల్ రోడ్డును కలుపుతూ ఒక కనెక్టవిటి రహదారిని నిర్మించేందుకు ప్రణాళికను తీసుకుస్తున్నట్లు వివరించారు. చెన్నారెడ్డి కాలనీ వాసులకు డైరెక్ట్ మెయిన్ రోడ్డు యాక్సెస్ లేకపోవడంతో ఈ రోడ్డు నిర్మాణం చేయడం ద్వారా చెన్నారెడ్డి కాలనీ స్థానిక వాహనదారులకు నేరుగా మెయిన్ రోడ్డుకు ప్రయాణించేందుకు సౌకర్యంగ వుంటుందన్నారు. నగరంలో చేపట్టిన మాస్టర్ ప్లాన్ రోడ్లు మిగిలినవి కూడా పూరైతే నగర వాసులకు ఏంతో సౌకర్యవంతంగా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, పునీత, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకటరామిరెడ్డి, డిఈ మహేష్, డిప్యూటీ సిటి ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, వైస్సార్సీపీ నాయకులు బొగ్గుల వెంకటేష్, శ్యామల, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## మతం మరియు రాజ్యాంగం మధ్య వ్యత్యాసం..




రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాగ్మారే అభిషేక్

1. మతం మీకు వేల సంవత్సరాల బానిసత్వాన్ని ఇచ్చింది, అయితే రాజ్యాంగం మీకు వేల సంవత్సరాల బానిసత్వం నుండి స్వేచ్ఛను ఇచ్చింది.
2. మతం నిన్ను అంటరానివాడిని చేసింది, రాజ్యాంగం నీకు సమానత్వపు హక్కును కల్పించి మనిషిని చేసింది.
3. మతం మీకు విద్యను అందకుండా చేయడం ద్వారా మిమ్మల్ని అభివృద్ధికి దూరం చేసింది, అయితే రాజ్యాంగం మీకు విద్యా హక్కును కల్పించడం ద్వారా అభివృద్ధికి కొత్త మార్గాలను తెరిచింది.
4. మతం మీకు ఆస్తిని హరించడం ద్వారా ఆర్థికంగా మిమ్మల్ని కుంగదీసింది, అయితే రాజ్యాంగం మీకు ఆస్తి, వ్యాపారంపై హక్కును ఇవ్వడం ద్వారా పురోగతికి కొత్త మార్గాలను తెరిచింది.
5. మతం మిమ్మల్ని నగరం, గ్రామం యొక్క ఒక వైపు కాలనీగా మార్చడం ద్వారా మిమ్మల్ని సమాజం నుండి దూరం చేసింది, రాజ్యాంగం మిమ్మల్ని మిగిలిన సమాజంతో కలుపుతుంది మరియు మీకు మనిషి అనే భావనను ఇచ్చింది.
6. మతం నిన్ను నీచంగా మార్చింది, రాజ్యాంగం నిన్ను అందరిలాగే మనిషిని చేసింది.
7. మతం మిమ్మల్ని జంతువుల కంటే హీనంగా భావిస్తుంది, అయితే రాజ్యాంగం మిమ్మల్ని ఏ మానవుడి కంటే తక్కువ కాదు అందరితో నీవు సమానం అని మానవ హక్కులు కల్పించింది.
8. మతం నీటి రూపంలో మీకు జీవితాన్ని దూరం చేసింది, అయితే రాజ్యాంగం మీకు నీటిపై సమాన హక్కులను ఇచ్చింది.

**ఇప్పుడు చెప్పండి మతం గొప్పదా రాజ్యాంగం గొప్పదా..**

## ఇంద్రకీలాద్రిపై. ఈనెల 19-06-2023 నుండి తేది. 17-07-2023వరకు..అమ్మవారికి "ఆషాడ సారె సమర్పణ"



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంవిజయవాడ :ఆషాడ మాసం పురస్కరించుకొని దేవస్థానం నందు తేది.19-06-2023 నుండి తేది. 17-07-2023 వరకు జరుగు అమ్మవారికి "ఆషాడ సారె సమర్పణ" మరియు శ్రీ శాకంభరీ దేవి మహోత్సవముల(తేది.01-07-2023 నుండి తేది.03-07-2023 వరకు) కరపత్రికను ఆవిష్కరించిన ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ మరియు ఆలయ అధికారులు..కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ఉప కార్యనిర్వాహణాధికారి పి. గురు ప్రసాద్, కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమాదేవి, పి. చంద్రశేఖర్ గార్లు, వైదిక సిబ్బంది మురళీధర్ శాస్త్రి, వేద పాఠశాల ప్రధానోపాధ్యాయులు షణ్ముఖ శాస్త్రి గార్లు.. పాల్గొన్నారు

## ప్రజల నుండి వచ్చిన సమస్యలపై దృష్టి సారించాలి..పౌర సరఫరాల శాఖాధికారులకు ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆదేశం



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ సెంట్రల్. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని. సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు. కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ అధికారులతో ఆయన సమీక్షనిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారంపై సుధీర్ఘంగా చర్చించారు. ఇప్పటివరకు 70 సచివాలయాల పరిధిలో పర్యటించడం జరిగిందని.. ఆయా సచివాలయాలకు సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్ట్‌ను వారంలోగా సమర్పించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకుఅనుగుణంగా పనిచేస్తూ.. కార్డులకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై వీఆర్వోలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అలాగే పౌరసరఫరాల శాఖ అధికారులుసచివాలయాలను తరచు సందర్శిస్తుండాలని సూచించారు. ఆయా సచివాలయాల పరిధిలో బియ్యం కార్డులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. కార్డులను విడగొట్టే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రేషన్ వెహికల్ ప్రతి ఇంటికీ వెళ్లాలని.. వాహనం ఎప్పుడు వస్తుందనే సమాచారం కూడా ముందుగానే అందించాలని తెలిపారు. వేలిముద్రలు, ఐరీస్ పడని వారి విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ వహించి.. సరుకులను పంపిణీ చేసే విధంగా చూడాలన్నారు. దేశంలోనే ఇంటి వద్దకు రేషన్ అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమని.. ఆ మేరకు ప్రభుత్వ లక్ష్య సాధనకై అధికారులు, సిబ్బంది పనిచేయాలని కోరారు. సమీక్షలో డీఎస్ఓ మోహన్ బాబు, .ఏఎస్ఓ ధనుంజయరెడ్డి, ఏఎస్ఓ(ఇంఛార్జి) శ్రీలక్ష్మి, ఆర్ఐలు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే క్షేత్రస్థాయి పర్యటనలు: మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి ప్రజాపాలన ప్రతినిధి: :ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ న్నారు. గురువారం పట్టణంలోని 5వ వార్డు వడ్డె పాలెం లో సమస్య-పరిష్కారం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. వడ్డె పాలెం లో డ్రైనేజీ కాలువలు లేవని , డ్రైనేజీ కాలువలను నిర్మించి సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను పిలిచి మాట్లాడారు. వడ్డె పాలెం కు ఇంతకుముందే డ్రైనేజీ కాలువలను మంజూరు చేసామని, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి ఇబ్బందులు లేకుండా చెట్లను, ఆక్రమణలను తొలగిస్తే వెంటనే పనులను ప్రారంభిస్తామని స్థానికులకు మున్సిపల్ చైర్మన్ హామీ ఇచ్చారు.

## సజ్జల రామకృష్ణ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలుతెలిపిన రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ జనాబ్ షేక్. ఖాజ ...



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు సజ్జల రామకృష్ణ రెడ్డి కి జన్మదినం సందర్భంగా వారిని తాడేపల్లిలోని వారి కార్యాలయంలో కలిసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన. వైఎస్ఆర్సిపి నాయకుడు.. మైనార్టీల బంధువు .రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ జనాబ్ షేక్. ఖాజ ...

## బాటసారులకు గంజి ప్రసాదం వినియోగం.. ఓం శక్తి ఆలయం





చిత్తూరు జిల్లా ,ప్రజాపాలన ప్రతినిధి: నగిరి మున్సిపాలిటీ ,నగిరి పట్టణంలో కొలువై ఉన్న ఓం శక్తి ఆలయంలో ఏప్రిల్ నెలలో వేసవి సందర్భముగా ప్రారంభించబడిన గంజి .అంబలి .మజ్జిగ ప్రసాదములు నేటికీ 75 రోజులుగా ప్రతిరోజు పంపిణీ కార్యక్రమం జరుగుతుంది నిర్విరామముగా బాటసారులకు. భక్తులకు, నిత్యం కూలీలకు వెళ్ళు కార్మికులకు కాస్తంత ఊరటగా ప్రతిరోజు ఉదయం గంజి. అంబలి .మరియు .మజ్జిగ. మేల్ మరువత్తూర్ ఆదిపరాశక్తి ఆలయం ద్వారా పంపిణీ చేస్తున్నారుఈ కార్యక్రమానికి సహకరిస్తున్న స్థానిక ప్రముఖులకు, దాతలకు ,భక్తులకు ,ఆలయ నిర్వాహకులు ధన్యవాదాలు తెలియ చేస్తూ ఎండ తీవ్రత తగ్గేంతవరకు కార్యక్రమం జరుగుతుందని వారు,

## స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సాయం



శ్రీకాకుళం :ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక మండల వీధిలో నివాసముంటున్న రాజశేఖర్ ( పెద్ద ), గత సంవత్సరం మరణించిన విషయం విదితమే. ఇంటి పెద్ద దిక్కు చనిపోవటంతో కుటుంబం ఒక్క సారిగా అతలాకుతలం అయిపోయిందని, మూడేళ్ళ కూతురుతో ఇంటిపోషణ కష్టతరమౌతుందని రాజశేఖర్ చిరకాల మిత్రుడు, చిన్ననాటి మిత్రుడు కలివరపు సూర్యప్రకాష్ (ఎస్.ఎస్.ఎస్) ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబాన్ని ఆదుకోవాలనే తపనతో ఈ రోజు ఐదు వేల రూపాయలు ఆర్థికసాయం అందించి మాట్లాడుతూ మూడేళ్ళ చిన్నారి పేరు మీద (ఎఫ్ డీ) స్థిర నిధితో కుటుంబానికి అండగా ఉంటామని, దయగల దాతలు ముందుకు వచ్చి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని, వివరాలకు కలివరపు. సూర్యప్రకాష్, (స్మాల్ సర్వీస్ టూ సొసైటీ) నెంబర్ 9390610820 కు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరపు నరసింహమూర్తి, దేవాది రామరాజు పాల్గొన్నారు.

# రామ్ చరణ్ "గేమ్ చేంజర్" నుండి అంజలి లుక్ రిలీజ్!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పొలిటికల్ యాక్షన్ ఎంటర్టైనర్ గేమ్ చేంజర్. రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం లో కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. మేకర్స్ తాజాగా ఈ చిత్రం నుండి అంజలి లుక్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ చిత్రం లో అంజలి కీలక పాత్రలో నటిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే.నేడు నటి పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ ఆమె ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం కి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

# క్యాస్టింగ్ తోనే ఎగ్జైట్మెంట్ పెంచుతున్న పవన్ "ఓజి".!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ చిత్రం "ఓజి". ఇక ఈ సినిమా అనౌన్సమెంట్ తోనే ఎనలేని హైప్ తెచ్చుకోగా మరి ఈ సినిమా నుంచో నటుణ్ని రివీల్ చేస్తుండడంతో పవన్ ఫ్యాన్స్ సహా ఇతర హీరోల అభిమానులకి కూడా ఆశ్చర్యంగా మారుతుంది.దీనితో ఇప్పుడు ఓజి అయితే పవన్ లైనప్ లోనే మోస్ట్ వాంటెడ్ సినిమాగా అయితే మారుతుంది. మరి పాన్ ఇండియా ఆడియెన్స్ రాబట్టాలి అంటే ఈ రేంజ్ క్యాస్టింగ్ అయితే ఉండాలి. దీనితో జస్ట్ క్యాస్టింగ్ తోనే ఓజి పై మరింత హైప్ ఇప్పుడు సెట్ అయ్యింది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా డీవీవీ ఎంటర్టైమెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.



# ఆది పురుష్: పర్వాలేదనిపించే మైథలాజికల్ డ్రామా !




పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కిన భారీ మైథలాజికల్ మూవీ ఆదిపురుష్. కాగా ఈ చిత్రం ఈ రోజు విడుదల అయింది. మరి ప్రేక్షకులను ఈ చిత్రం ఏ మేరకు మెప్పించిందో సమీక్షలోకి వెళ్లి తెలుసుకుందాం !

కథ:

రాఘవ (ప్రభాస్) తన సతీమణి జానకి (కృతి సనన్) – శేషు (సన్నీ సింగ్)తో కలిసి వనవాసంలో ఉండగా రావణ (సైఫ్ అలీ ఖాన్) సాధువు వేషంలో వచ్చి జానకిని తీసుకు వెళ్తాడు. తన సోదరి శూర్పణఖ చెప్పిన మాటలకు తోడు సహజంగా తన స్వభావం కారణంగా రావణ జానకి పై ఆశ పెంచుకుంటాడు. అనంతరం రాఘవ తన సతీమణి జానకిని దక్కించుకోవడానికి ఏం చేశాడు?, ఈ మధ్యలో హనుమంతుడి శక్తి ఎలా సాగింది ?, అలాగే ఈ యుద్ధంలో వానర సైన్యం పోరాట పటిమ ఎలా సాగింది ? అనేది మిగిలిన కథ.

ప్లస్ పాయింట్స్ :

రామాయణంలోని ప్రధాన ఘట్టాలను యుద్ధ నేపథ్యంలో పూర్తిగా 3డిలో తెరకెక్కించడమే ఈ సినిమా ప్రధాన ప్లస్ పాయింట్. పైగా అన్ని ముఖ్య పాత్రలకు అగ్ర నటీనటులు నటించడం.. ప్రభాస్ రాముడిగా, కృతి సనన్ సీతగా, రావణుడిగా సైఫ్ అలీ ఖాన్, లక్ష్మణుడిగా సన్నీ సింగ్.. ఇలా ప్రతి ఒక్కరూ తమ పాత్రల్లో చాలా బాగా నటించారు. పైగా అత్యంత భారీ అంచనాలతో పాన్ ఇండియా చిత్రంగా వచ్చిన ఈ సినిమాలో అద్భుతమైన విజువల్స్, భారీ నిర్మాణ విలువలు ఈ సినిమాకి ప్రధాన ప్లస్ పాయింట్లు. ఇన్నాళ్లు ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన ప్రభాస్ ఫ్యాన్స్ కు ఓం రౌత్ ఈ సినిమా రూపంలో గుర్తుపెట్టుకునే మంచి విజువల్ ట్రీట్ ఇచ్చారు. సినిమా చూస్తున్నంత సేపూ ఓ అత్యుత్తమైన హాలీవుడ్ యాక్షన్ మూవీ చూస్తున్న ఫీల్ కలుగుతుంది. ప్రభాస్ తన పరిపక్వతమైన నటనతో ఈ చిత్రంలోనే ఉత్తమమైన నటనను కనబర్చారు. ముఖ్యంగా క్లిష్టమైన కొన్ని యుద్ధ సన్నివేశాల్లో ఆయన తన మార్క్ యాక్షన్ తో, నటనతో సినిమాకే హైలెట్ గా నిలిచారు. ఇక కథానాయికగా నటించిన కృతి సనన్ తన స్క్రీన్ ప్రెజెన్స్ తో పాటుగా తన నటనతోనూ బాగా ఆకట్టుకుంది. ముఖ్యంగా కొన్ని ప్రేమ సన్నివేశాల్లో అలాగే కొన్ని ఎమోషనల్ సీన్స్ లోనూ కృతి సనన్ పలికించిన హావభావాలు అలరించాయి. సైఫ్ అలీ ఖాన్ గెటప్ ఇబ్బంది పెట్టినా.. నటన బాగుంది. అలాగే సన్నీ సింగ్, సోనాల్ చౌహన్, దేవదత్ నాగ్ మరియు మిగిలిన నటీనటులు కూడా తమ పాత్ర పరిధి మేరకు బాగానే నటించారు.

మైనస్ పాయింట్స్ :

ఈ సినిమాకి ప్రధాన మైనస్ పాయింట్ అంటే కథనమే. ముఖ్యంగా ఈ సినిమా చూస్తున్నంత సేపూ తర్వాత ఏం జరుగుతుందో తెలిసిపోతూ ఉంటుంది. అలాగే సినిమాలో పాత్రల గెటప్ లు అండ్ సెటప్ కూడా తెలుగు ప్రేక్షకులకు కనెక్ట్ కావు. దర్శకుడు ఓం రౌత్ 3డి విజువల్స్ మీద పెట్టినంత కాన్సన్ట్రేషన్ కథాకథనాలు మీద పెట్టలేదనిపిస్తుంది.

సినిమాలోని ఒక్కో సన్నివేశం విడిగా చూస్తే, ఆ సన్నివేశాలన్నీ పాత సినిమాల్లో చూసిన ఫీలింగే కలుగుతుంది. దీనికి తోడు సినిమా మొత్తం స్లోగా సాగుతూ ఉండటం వల్ల..ప్రేక్షకులు కొంత అసహనానికి గురి అవుతారు. ముఖ్యంగా సెకండ్ హాఫ్ లో కొన్ని సన్నివేశాలను అనవసరంగా లాగడం వల్ల ఆ సన్నివేశాల్లో ఇంట్రస్ట్ మిస్ అయింది. ఇంకా టైట్ స్క్రీన్ ప్లే మరియు ఎంగేజింగ్ ఎలిమెంట్స్ ఉండి ఉంటే ఈ సినిమా మరో స్థాయిలో ఉండేది.

సాంకేతిక విభాగం :

ఈ సినిమాకు సంబంధించి సాంకేతిక విభాగం గురించి మాట్లాడుకుంటే.. సినిమాటోగ్రఫీ వర్క్ అద్భుతంగా ఉంది. సినిమాలోని యాక్షన్ సన్నివేశాలతో పాటు మిగిలిన సన్నివేశాలను చాలా అందంగా చిత్రీకరించారు. ఎడిటింగ్ కూడా బాగుంది. సంగీత దర్శకులు అజయ్ – అతుల్ మరియు సంచిత్ బల్హార, అంకిత్ బల్హార సమకూర్చిన పాటలు, బ్యాక్గ్రౌండ్ స్కోర్ లు కూడా బాగున్నాయి. వాటి పిక్చరైజేషన్ కూడా చాలా బాగుంది. దర్శకుడు ఓం రౌత్ 3డిలో భారీ విజువల్స్ తో ఈ చిత్రాన్ని తెరకెక్కిం చినా.. మెయిన్ గా కథనంలో ఇంట్రెస్ట్ మిస్ అయింది. నిర్మాతల నిర్మాణ విలువలు అద్భుతంగా ఉన్నాయి.

తీర్పు :

రామాయణం లాంటి అత్యద్భుత దృశ్య కావ్యాన్ని.. 'ఆదిపురుష్' అంటూ 3డిలో వచ్చిన ఈ మైథలాజికల్ విజువల్ యాక్షన్ డ్రామా బాగానే ఆకట్టుకుంది. 3డి ఎఫెక్ట్స్, ప్రభాస్ – కృతి సనన్ ల నటన, భారీ యాక్షన్ ఎపిసోడ్స్ చాలా బాగున్నాయి. అయితే, తెలిసిన కథ కావడం, పైగా సెకెండ్ హాఫ్ పూర్తి స్థాయిలో ఇంట్రెస్ట్ గా సాగక పోవడం వంటి అంశాలు సినిమాని బలహీనపరు స్తాయి. అయితే ప్రభాస్ తన స్టార్ డమ్ తో ఈ సినిమాని మరో లెవెల్ కి తీసుకు వెళ్లారు. ఓవరాల్ గా ఈ చిత్రం ప్రభాస్ ఫాన్స్ ను, చిన్న పిల్ల లను చాలా బాగా ఆకట్టుకుంటుంది.

# సలార్ - రాఖీ భాయ్ ఒప్పందం లీక్




యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్ ఈ మధ్య కాలంలో వరుస పెట్టి సినిమాల మీద సినిమాలు చేస్తూ దూసుకుపోతోన్నాడు. ఇప్పటికే కొన్ని పాన్ ఇండియా చిత్రాలతో ప్రేక్షకులను అభిమానులను అలరించిన అతడు.. తాజాగా 'ఆదిపురుష్' అనే చిత్రంతో వచ్చాడు. దీనికి అన్ని ఏరియాల్లో విశేషమైన స్పందన లభిస్తోంది. ఫలితంగా ఇది భారీ ఓపెనింగ్స్ సాధించే దిశగా సాగుతోంది.'ఆదిపురుష్' మూవీ రిలీజ్ కావడంతో ఇక ప్రభాస్ ఫోకస్ మొత్తం 'సలార్' మీదనే పెట్టబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన షూటింగ్ కూడా దాదాపుగా పూర్తైనట్లు ప్రచారం జరుగుతోంది. మిగిలిన పనులను కూడా వీలైనంత త్వరగా కంప్లీట్ చేసుకుని ఈ చిత్రాన్ని ముందుగా ప్రకటించిన సెప్టెంబర్ 28వ తేదీనే రిలీజ్ చేయాలని భావిస్తున్నారు.ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'సలార్' మూవీ గురించి ఎన్నో రకాల వార్తలు వైరల్ అవుతూనే ఉన్నాయి. ముఖ్యంగా ఈ చిత్రం రెండు భాగాలుగా వస్తుందని ఇందులో కేజీఎఫ్ స్టార్ రాఖీ భాయ్ కూడా నటిస్తున్నాడని అంటున్నారు. కానీ యూనిట్ నుంచి మాత్రం ఎలాంటి స్పష్టతా రాలేదు. ఈ పరిస్థితుల్లో తాజాగా ఈ చిత్రం గురించి మరో క్రేజీ న్యూస్ వైరల్గా మారింది.ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం అవుతోన్న సమాచారం ప్రకారం.. 'సలార్' మూవీకి 'కేజీఎఫ్'కు ఓ లింక్ ఉందట. చాప్టర్ 2లో రాఖీ భాయ్ చనిపోయే ముందు తన స్నేహితుడైన సలార్తో మాఫియాను మట్టుబెట్టమని చెబుతాడట. ఈ మేరకు అతడు సలార్ నుంచి మాటను కూడా తీసుకుంటాడట. స్నేహితుడికి ఇచ్చిన మాట ప్రకారమే ఇతడు కూడా విలన్ను ఏరిపారేస్తాడని టాక్.సలార్ను రాఖీ భాయ్ కలిసిన సన్నివేశాలను 'సలార్' మూవీలో చూపిస్తారని కూడా ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ చిత్రంపై ఉన్న అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి. ఇక ఈ మూవీలో ప్రభాస్ సరసన శృతి హాసన్ నటిస్తోంది. దీనికి రవి బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నాడు. దీన్ని హెూంబళే ఫిల్మ్స్ బ్యానర్పై నిర్మిస్తున్నారు. ఇందులో జగపతి బాబు పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్లుగా చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# సూర్య "కంగువ" ఫస్ట్ లుక్ ఫిక్స్?




ప్రస్తుతం కోలీవుడ్ సినిమా దగ్గర భారీ అంచనాలు ఉన్న లేటెస్ట్ చిత్రాల్లో స్టార్ హీరో సూర్య నటిస్తున్న భారీ బడ్జెట్ పీరియాడిక్ చిత్రం "కంగువ" కూడా ఒకటి. మరి దర్శకుడు శివ తెరకెక్కిస్తున్న ఈ భారీ పాన్ ఇండియా సినిమాపై తమిళ నాట సెన్సేషనల్ హైప్ నెలకొనగా ఈ సినిమాపై ఇప్పుడు ఇంట్రెస్టింగ్ బజ్ అయితే తెలుస్తుంది.మరి మేకర్స్ సినిమా అనౌన్సమెంట్ నాటి నుంచే అదిరే హైప్ ని తెచ్చుకోగా ఇక ఇపుడు సినిమా ఫస్ట్ గ్లింప్స్ సహా సూర్య ఫస్ట్ లుక్ ని కూడా రిలీజ్ చేయడానికి ఫిక్స్ అయ్యినట్టుగా తెలుస్తుంది. ఇక ఈ జూలై లో అయితే సూర్య బర్త్ డే కానుకగా ఈ సినిమాలో సూర్య ఫస్ట్ లుక్ సహా సినిమా తాలూకా ఫస్ట్ గ్లింప్స్ ని కూడా మేకర్స్ రిలీజ్ చేయనున్నట్టుగా ఇపుడు రూమర్స్ వినిపిస్తున్నాయి. దీనితో అయితే ఈ జూలై లో మాత్రం ఫ్యాన్స్ కి భారీ ట్రీట్ రావచ్చని చెప్పాలి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్

BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

మాస్టర్ కీ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
— డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com